



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

గురువారం। 24 జూలై 2025

పేజీలు 8


### రూ.100 పన్ను బకాయిలు ఉన్నాయి..

## చెల్లించి సహకరించండి

- పన్నులు చెల్లిస్తేనే అభివృద్ధి సాధ్యం
- పశువులను రహదారి పై వదిలితే చర్యలు
- అర్హులందరూ ఇళ్ళకు దరఖాస్తు చేసుకోవాలి
- నగరపాలక కమీషనర్ పి.విశ్వనాథ్



సమావేశంలో మాట్లాడుతున్న కమీషనర్ విశ్వనాథ్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగర పాలకసంస్థకు వివిధ పన్నుల రూపేణా 100 కోట్ల రూపాయలు వసూలు కావలసి ఉందని, ప్రజలు సహకరించి పన్నులు చెల్లిస్తే అభివృద్ధి పనులు వేగం పుంజుకుంటాయని కమిషనర్ పి.విశ్వనాథ్ చెప్పారు. తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత పన్నుల వసూళ్లు పెరిగాయని, అంతకు ముందు రోజుకు 30 నుండి 40వేల రూపాయలు వసూలవుతుంటే, ఇప్పుడు 3.50 లక్షలకు పెరిగాయని ఆయన వెల్లడించారు. బుధవారం కెఎంసి కార్యాలయంలో తమ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర అభివృద్ధికి పన్నులు పెంచకుండా ప్రభుత్వాలు ఎంతగానో సహకరిస్తున్నాయని, ప్రజలు బకాయిలు చెల్లిస్తే ఆర్థిక పరిపుష్టి సాధ్యమవుతుందని, ఆర్థికంగా బలంగా ఉంటేనే మౌలిక సదుపాయాల కల్పన, నగర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రస్తుతం ఉన్న పన్నులను కూడా చెల్లించకపోవడం సమంజసం కాదన్నారు. కర్నూలు నగరాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రతి పౌరుడు తమ సహకారం అందిస్తే నగరాన్ని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజలు తడి,పొడి చెత్తను వేరువేరు చేసి కార్పొరేషన్ సిబ్బందికి అందించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం వేయొద్దని సూచించారు.

మిగతా 2లో

- కొత్త ప్రాజెక్టులను స్వాగతించాల్సిందే
- తెలుగు రాష్ట్రాల ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న తెలంగాణ కాంగ్రెస్
- రాయలసీమ నుండి ప్రజలను కలవనున్న భాజాపా ఏపి అధ్యక్షులు మాధవ్ ..

### సముద్రంలో కలిసే జలాల పై

## ఏపికి హక్కుంది

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** సముద్రంలో వృధాగా కలిసిపోతున్న జలాలను రాష్ట్ర ప్రయోజనాల కోసం వాడుకునే హక్కు చివరి రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్‌కు ఉందని, దీనిపై తెలంగాణాలోని కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం కర్నూలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణాలో అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు భావోద్వేగాలను రెచ్చగొడుతోందని రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై ఆయన విరుచుకుపడ్డారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రాజెక్టుల విషయంలో తెలంగాణా ప్రభుత్వం లేనిపోని వివాదాలను సృష్టించే ప్రయత్నం చేస్తోందని ఆయన అన్నారు. తెలంగాణాలో ఉన్న ప్రాజెక్టులన్నీ అక్రమమేనని, అయినా ప్రజల కోసం

మిగతా 2లో



మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి

## హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ నుండి జీడీపీకి నీరు నింపండి

కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** కర్నూలు నగరానికి నీటి సమస్య తలెత్తకుండా నీటి పారుదల సలహా మండలి సమావేశ తీర్మానం ప్రకారం హెచ్‌ఎన్‌ఎస్ ఎస్ నుండి నీరు విడుదల అవుతున్న సమయంలోనే గాజులదిన్నె ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా హెచ్ ఎన్‌ఎస్‌ఎస్ డిఈని ఆదేశించారు. బుధవారం కల్లూరు మండలం

మిగతా 2లో



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

### యూరియా పంపిణీ

## సజావుగా జరిగేలా చూడాలి

- కృత్రిమ కొరత సృష్టిస్తే, క్రిమినల్ కేసులు నమోదు చేయండి
- బంగారు కుటుంబాల దత్తత కార్యక్రమం వేగవంతం చేయండి
- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** రైతులకు యూరియా పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. యూరియా అమ్మకాల్లో కృత్రిమ కొరత సృష్టిస్తే, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బుధవారం యూరియా పంపిణీ, స్వర్ణాంధ్ర పి 4 ఫౌండేషన్, తాగునీరు అంశాలపై సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, మండల స్పెషల్ అధికారులతో, మున్సిపల్ కమిషనర్ లతో, ఎంపిడిఓలు, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు, తదితరులతో

మిగతా 2లో



సమావేశంలో పలు శాఖల అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

## శ్రీశైలం డ్యాం మరో గేటు ఎత్తివేత

- రెండు గేట్ల ద్వారా సాగర్‌కు కొనసాగుతున్న నీటి విడుదల
- ఇన్ ఫ్లో 76,739 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 1,21,783 క్యూసెక్కులు..
- కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాల్లో 34.539 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి



2లో

శ్రీశైలం డ్యాం మరో గేటు ఎత్తి రెండు గేట్లతో నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

# సముద్రంలో కలిసే జలాలపై ఏపికి హక్కుంది

(మొదటి పేజీ తరువాయి)

నోరు విప్పడం లేదని, సముద్రంలో వృధా అయ్యే జలాలను వాడుకుంటామంటే అడ్డుపడ తామంటే భాజపా చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయకుండా పోలవరం నుండి బనకచర్లకు గోదావరి జలాలను తరలించే భారీ ప్రాజెక్టు ఉపయోగ రమేనా అన్న ప్రశ్నకు ఆయన కొత్త ప్రాజెక్టులు వస్తే స్వాగతించాలని అన్నారు. ఏపీ ప్రాజెక్టులపై కేంద్రానికి తెలంగాణ రాష్ట్రస్తున్నట్లుగా ఏపి కూడా లేఖలు రాస్తే అక్కడ ఒక్క ప్రాజెక్టుల కూడా కట్టలేరన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని, పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తోందని, పాలన సంతృప్తిగా ఉందని విష్ణువర్ధన్‌రెడ్డి చెప్పారు. పార్టీ నూతన అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో భాజపా పుంజుకుంటుందని ఆయన చెప్పారు. అనేక మంది పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. రాయలసీమ నుండి మాధవ్ తొలి రాష్ట్ర పర్యటన ప్రారంభం కాబోతోందని ఆయన చెప్పారు. 28వ తేదీ రాత్రి కర్నూలుకు చేరుకుని 29వ తేదీన అనేక కార్యక్రమాల్లో పాల్గొంటారని ఆయన చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వానికి సహకరిస్తామని ఆయన వివరించారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో పని చేస్తున్న అన్యమతస్తులందరినీ బయటకు పంపించాలని ఆయన కోరారు. ఇప్పటికే కొంత మందిని విధుల నుండి తప్పించడాన్ని భాజపా స్వాగతిస్తోందని ఆయన చెప్పారు. హిందూ దేవాలయాల్లో పని చేస్తూ అన్యమతం పాటిస్తున్న వారు స్వచ్ఛందంగా బదిలీ చేయించుకోవాలని ఆయన సూచించారు. హిందూ దేవాలయాల్లో అన్యమ తస్తులు పని చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. టిటిడిలోనే కాకుండా రాష్ట్రంలోని ఏ దేవాలయం లోనైనా అన్యమతస్తులు పని చేస్తూ ఉంటే వారిని బయటకు పంపించాలని ఆయన డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్‌నాయుడు, జిల్లా అధ్యక్షుడు పరమహంస రామకృష్ణ, పురుషోత్తంరెడ్డి, పోలంకి రామస్వామి, విట్టా రమేష్,, అంబిలి కాశీవిశ్వనాథ్, అంకాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రూ.100 కోట్ల పన్ను బకాయిలున్నాయి..చెల్లించి సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

తమ సిబ్బంది ఎంత కష్టపడుతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో సహకారం లేకపోవడంతోనే కార్మికుల కష్టం వృధా అవుతుందన్నారు. నగర ప్రజలకు 24గంటలు సేవలు అందించేందుకు సిబ్బందితో ప్రత్యేక బృందం ఒక టోల్ ఫ్రీ నంబర్‌ను త్వరలో ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తాగునీటి సమస్య, వీధిదీపాలు ఇతరత్ర సేవలకు సులువుగా వుంటుందన్నారు. అదేవిధంగా మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తూ రహదారులు, డ్రైనేజీ కాలువల నిర్మాణం, వీధిదీపాలు, గుంతలు పూడ్చడం వంటి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామన్నారు. నగరంలో 9పార్కులను ఎంపిక చేశామని వాటి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. నగరానికి 60ఎంఎల్‌డిల మురుగునీటి శుద్ధి కేంద్రాలు అవసరమని, 58 ఎంఎల్‌డి ఎస్‌టిపిల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని, ఇంకా అవసరమైన 2ఎంఎల్‌డిల ఎస్‌టిపికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. పశువులను రహదారులపై వదిలితే వాటిని స్వాధీనం చేసుకుంటామని మూడురోజుల్లోపు వాటి యజమానులు వచ్చి జరిమానా కడితేనే వారికి పశువులను అప్పగిస్తామని లేదంటే గోశాలకు తరలిస్తామని కమీషనర్ స్పష్టం చేశారు. అదేవిధంగా నగరంలో ఇళ్లు లేని పేదలు గృహాల కోసం స్థానిక సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 2సెంట్ల స్థలంతో పాటు నిర్మాణానికి ప్రభుత్వం సబ్సీడీ ఇస్తుందని, టిడ్కో నందు ఖాళీ గృహాలను సైతం అప్పజెబుతామన్నారు.

**భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణకు సరికొత్త విధానం :** ఆగస్టు 1వ తేదీ నుండి భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణకు సరికొత్త విధానం తీసుకొస్తున్నామని దీనికి ప్రత్యేక నెంబర్ పెట్టి వాటి ద్వారా నగర పరిధిలో సిఅండ్‌డి వేస్టేజ్ సేకరించి జోహారాపురం డంపింగ్ యార్డు వద్దనున్న సిఅండ్‌డి వేస్టేజ్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌కు తరలిస్తామన్నారు. తద్వారా రీసైక్లింగ్ ప్రక్రియను చేపట్టి పునఃర్వినియోగానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ట్రాక్టర్‌కు రూ.500లు, టిప్పరుకు రూ.1000లు చొప్పున రవాణా రుసుం ప్రజలు చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. ఫలితంగా నగరంలో నిర్మాణ వ్యర్థాలు లేకుండా చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైలం డ్యాం మరో గేటు ఎత్తివేత

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఎగువన కురిసిన వర్షాల కారణంగా శ్రీశైలానికి వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది.దీంతో డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకోవటంతో మంగళవారం డ్యామ్ రేడియల్ క్రస్ట్ గేట్లలో ఒక గేటును ఎత్తి నాగార్జునసాగర్ కు జల వనరుల శాఖ అధికారులు నీటి విడుదలను ప్రారంభించారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో మరొక గేటును ఎత్తి మొత్తం రెండు గేట్ల ద్వారా 54,956 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్కు విడుదల చేశారు.అదనంగా కుడి, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ద్వారా 66.827 క్యూసెక్కులు మొత్తంగా శ్రీశైల జలాశయం నుంచి 1,21,783 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. బుధవారం సాయంత్రం 6 సమయానికి డ్యామ్ నీటిమట్టం 883. 70 అడుగులకు చేరుకుంది. ఇదే సమయానికి జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా 76,739 క్యూసెక్కుల వరద నీరు వచ్చి శ్రీశైలానికి చేరింది.గడిచిన 24 గంటల వ్యవధిలో ఆంధ్ర పరిధిలోని కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 16.966 మిలియన్ యూనిట్లు,తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 17.573 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు. ఇందుకుగాను జలాశయం నుంచి 69,223 క్యూసెక్కుల నీటిని వినియోగించుకున్నారు.కాగా జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ కు 1,195 క్యూసెక్కులు,మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,273 క్యూసెక్కులు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.నీటి ఆవిరి రూపంలో 206 క్యూసెక్కుల నీరు ఆవిరైంది.ప్రస్తుతం జలాశయంలో 208.2841 టీఎంసీల నీరు నిల్వగా నమోదైంది.

# విద్యార్థుల నడుమ గొడవ..

-ఘర్షణలో కార్తీక్ అనే విద్యార్థికి విరిగిన కాలు

– ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం



**అవుకుమేజర్,న్యూస్:** అవుకు మండలంలోని చెర్లోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు పడిన ఘర్షణలో కార్తీక్ అనే విద్యార్థికి ఎడమ కాలు విరిగింది. ఘటనను బయటికి పొక్కుకుండా ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు జాగ్రత్తలు పడటంతో ఆలస్యంగా ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల మేరకు పాఠశాలలో 119మంది బాలురు, 132 మంది బాలికలు మొత్తం 251 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ నెల 21వ తేదీన సాయంత్రం చివరి క్లాస్‌లో విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆడుకుంటుండగా కార్తీక్, తాలెం రాజు విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. దీన్ని గమనించిన తాలెం రాజు అన్న జక్కరయ్య ఇరువురు కలిసి కార్తీక్‌పై దాడికి దిగడంతో ఈ దాడిలో కార్తీక్ కాలు విరిగింది. గమనించిన ఉపాధ్యాయులు విద్యార్థి త ల్లిదండ్రులకు సమాచారం అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయులను ప్రశ్నించగా నిర్లక్ష్య ధోరణి తో సమాధానం ఇచ్చినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. గాయపడిన విద్యార్థిని తాడిపత్రిలోని ఓ ఆసుపత్రికి తీసుకెళ్లారు.అక్కడివైద్యులు పరీక్షలు నిర్వహించి స్కానింగ్‌లో ఎడమకాలు విరిగినట్లు నిర్ధారణ చేశారు. వైద్యుల సూచన మేరకు కాలుకు కట్టుకట్టించినట్లు విద్యార్థి తల్లిదండ్రులు తెలిపారు.

**సంఘటనపై విచారణ :** పాఠశాల పనివేళల్లోనే ఈ ఘటన జరగడం పై డోన్ డిప్యూటీ డీఈఒ వెంకటరామిరెడ్డి, నంద్యాల డీఈఒ జనార్ధన్ రెడ్డి విచారణ చేపట్టారు. హెచ్.ఎం ఉపాధ్యాయులపై తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేశారు. అయితే సకాలంలో సమాచారం ఇచ్చినట్లు ఉపాధ్యాయులు చెప్పారు. ఈ ఘటనపై పోలీసులు బుధవారం పాఠశాలకెళ్లి ఉపాధ్యాయులను, విద్యార్థులను విచారణ చేపట్టారు. ఘటనకు గల కారణాలను విచారిస్తున్నట్లు తెలుస్తోంది.

# యూరియా పంపిణీ సజావుగా జరిగేలా చూడాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆదోని సబ్ కలెక్టర్, ఆదోని, కౌతాళం మండల వ్యవసాయ శాఖ అధికారులతో ఆయా ప్రాంతాల్లో యూరియా పంపిణీ గురించి ఆరా తీశారు. ప్రతి రైతు సేవా కేంద్రం లో యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, జాయింట్ కలెక్టర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఈ అంశంపై పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**ఈ నెలాఖరులోగా బంగారు కుటుంబాల దత్తత పూర్తి కావాలి :** నిర్దేశించిన లక్ష్యం మేరకు బంగారు కుటుంబాల దత్తత జూలై 31 వ తేదీ నాటికి పూర్తి కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దత్తత కుటుంబాల దత్తత ప్రక్రియ పురోగతిపై కలెక్టర్ అన్ని మండలాల ఎంపిడిఓలను అడిగి తెలుసుకున్నారు. సామర్థ్యం కలిగిన వివిధ వర్గాల భాగస్వామ్యంతో దత్తత ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను, ఎంపిడిఓ లను ఆదేశించారు.

**త్రాగు నీటి సమస్య రావడం పై అసంతృప్తి :** త్రాగునీటికి సంబంధించి పత్రికల్లో ప్రతికూల వార్తలు వస్తున్నాయన్నారు. ఎక్కడైనా త్రాగునీటి సమస్య ఉంటే రవాణా ఏర్పాటు చేయమని చెప్పినా ఇలాంటి సమస్యలు రావడం ఏంటని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎక్కడైనా చిన్న చిన్న మరమ్మతులు ఉంటే పంచాయితీ లేదా మండల నిధుల నుండి చేయించుకోవాలన్నారు. తుగ్గలి మండలం ముక్కెళ్ల గ్రామంలో, హాలహర్వి మండలంలోని చింతకుంట గ్రామంలో 20 రోజులకు ఒకసారి త్రాగునీరు, నెట్రవట్టి గ్రామంలో నీరు రంగు మారిందని ప్రతికూల వార్తలు వచ్చాయని, సంబంధిత అధికారులను వివరణ కోరారు.ఆయా ప్రాంతాల్లో నీటి సమస్యలను పరిష్కరించామని అధికారులు వివరణ ఇచ్చారు. ప్రతికూల వార్తలకు వెంటనే రిజాయిండర్ ఇవ్వాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా తాగునీటి సమస్య వస్తే వెంటనే అక్కడికి వెళ్ళి, పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, జిల్లా పరిషత్ సీఈఓ, డిపిఓ, ఎంపిడిఓలను ఆదేశించారు. త్రాగునీటి సమస్యలపై వారానికి ఒకరోజు సమీక్షలు నిర్వహించుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓ లను ఆదేశించారు. పైప్ లైన్ ఏమైనా డ్యామేజ్ అయి ఉంటే వెంటనే చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. గత ఏడాది లాగానే ఈ ఏడాది కూడా హంద్రీ నీవా నీటితో జిల్లాలో ఉన్న 33 చెరువులను కూడా మార్చి వరకు నీటితో నిండి ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే కార్పొరేషన్, మున్సిపాల్టీ లలో కూడా తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు.

# హెచ్ఎన్ఎస్ఎస్ నుండి జీడీపీకి నీరు నింపండి

(మొదటి పేజీ తరువాయి)

చిన్నటేకూరు గ్రామం వద్ద హంద్రీ నీవా విస్తరణ పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హంద్రీ నీవా ను పరిశీలిస్తూ నీటి ప్రవాహం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గతంలో మాదిరిగానే ఈసారి కూడా హంద్రీ నీవా నీటితో 68 చెరువులను కూడా నింపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అదే విధంగా కాలువ వెంబడి ఉన్నటువంటి కృష్ణగిరి రిజర్వాయర్, పత్తికొండ రిజర్వాయర్ మరియు అన్ని తూముల ద్వారా ఆయకట్టుకు నీటిని ఇవ్వాలని కలెక్టర్ హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఇంజనీర్లను ఆదేశించారు.కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఇంచార్జి ఈ ఈ ప్రసాద్ రావు, డి ఈ ఈ కొండన్న, చెన్నయ్య, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు త్రాగి రైతు ఆత్మహత్య



కురువ ఎల్లనాగన్న(55) (ఫైల్‌ఫోటో)

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో గత మూడు రోజుల క్రితం కురువ ఎల్లనాగన్న(55) తనకు ఉన్న నాలుగు ఎకరాల సొంత పొలంతోపాటు మరొక నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకొని జీవనం కొనసాగించేవాడని గ్రామస్తులు తెలిపారు. గత మూడు రోజుల క్రితం తన సొంత పొలంలో పురుగుల మందు త్రాగి అపస్మారక స్థితిలోకి చేరుకోవడంతో పెద్ద కుమారుడు కురువ శేఖర్ చూసి తన తండ్రి పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు గమనించి వెల్దుర్తి ప్రభుత్వ వైద్యశాల కు తరలించగా అక్కడి వైద్యులు చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి అప్పులు దాదాపు రూ.6లక్షలు ఉన్నాయని భార్య కురువ పుల్లమ్మ తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె, భార్య ఉన్నారు. మృతుడు కురువ ఎల్లనాగన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామానికి చెందిన ఎల్లస్వామి, గ్రామస్తులు, రైతులు కోరారు.

# క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం కేపీ తాండ గ్రామంలో క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆళ్లగడ్డ నూతన కార్యవర్గ సభ్యులను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు సిజెసి జాతీయ అధ్యక్షులు జాషువా డానియల్ చేగుడి మరియు గౌరవాధ్యక్షులు రాజ్ కుమార్ సీజేఏసీ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు మరియు జాతీయ అధ్యక్షులు అందరూ పాల్గొనడం జరిగింది. సిజెఏసి ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులుగా పాస్టర్ విజయచంద్ర గారిని, ఉపాధ్యక్షులు పాస్టర్ కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ సునీల్ కుమార్ ఆళ్లగడ్డ మండల అధ్యక్షులుగా పాస్టర్ మైకెల్ , ఆళ్లగడ్డ వర్కింగ్ ప్రెసిడెంట్ బీమా, చాగలమర్రి మండల ప్రెసిడెంట్ ఆశీర్వాదం వైస్‌ప్రెసిడెంట్ దావీదుఎన్నుకోబడ్డారు.వీరు క్రైస్తవ సభ్యుల ఆర్థిక పురోగతి, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందడం కోసం పాటుపడతారని పాస్టర్ విజయ్ చంద్ర తెలిపారు.

## జగన్ సిఎం అవడం

# కలగానే మిగిలిపోతుంది

- 2029లో కూటమికి అధికారం ఖాయం..
- వేలకోట్లు మింగిన ఘనుడు జగన్
- విజనరీ నాయకుడు సిఎం చంద్రబాబు
- ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** రాబోయే 2029 ఎన్నికల్లో మరోసారి కూటమికి అధికారం ఖాయమనీ, జగన్ సిఎం కావడం కలగానే మిగిలిపోతాదనీ డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బుధవారం మండల పరిధిలోని చిన్నపూదిళ్ళ గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ 2019 నుండి 2024 వరకు వైయస్ఆర్‌సిపి అధికారంలో వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి వేల కోట్లను అక్రమంగా మింగేశాడని, అందుకే నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పులకుప్పగా మారిపోయిందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నవ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు విజనరీ ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అహర్నిషలు కష్టపడుతున్నారన్నారు. ప్రపంచ దేశాలు గర్వపడేలా అమరావతిని అన్ని హంగులతో నిర్మించే సత్తా ఒక్క సిఎం చంద్రబాబుకే ఉందన్నారు. కావున రాబోయే 2029 ఎన్నికల్లో కూడా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో డిసిఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్, టిడిపి నాయకులు ఎద్దులదొడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఖాజాపీరా, గడ్డం అంకిరెడ్డి, తొప్పెల శ్రీనివాసులు, పుల్లాసి దస్తగిరి, శివకుమార్, పెద్దపూదిళ్ళ ప్రసాద్‌రెడ్డి, నల్లమేకలపల్లె సత్యం, తూర్పు విష్ణువర్ధన్‌రెడ్డి, పుల్లాసి రాజేష్, సంజీవరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.


పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచర్ల పట్టణంలోని అమ్మవారిశాలలో బుధవా రం వాసవి క్లబ్ జిల్లా మాజీ కేబినెట్ సెక్రటరీ కల్కి సతీష్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.వారు మాట్లాడుతూ ప్రతిరోజు ప్రమాదలలో మరియు గర్భిణీలు,భాలింతలు, తలసేమి యాతో చిన్నారులు రక్తంలేక ఎం తోమంది ప్రాణాలు కోల్పోతు న్నారని రక్తదానం ప్రాణధానంతో సమానమ న్నారు.ఈ శిబిరంలో 40 మంది రక్తదానం చేసినట్లు తెలిపారు.అధ్యక్ష కార్యదర్శులు సుధీర్ వెంకటరమణ,ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## శ్రీవాణి విద్యానికేతన్‌లో నేడు స్వరాజ్యం నా జన్మహక్కు కార్యక్రమం


స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలతో ఘనమైన నివాళి అర్పించిన దృశ్యం

**దొర్నిపాడుమేజర్,న్యూస్‌:** మండల కేంద్రమైన దొర్నిపాడులోని శ్రీ వాణి విద్యానికేతన్ పాఠశాలలో ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు అమీర్ బాష ఆధ్వర్యంలో శ్రీవాణి విద్యానికేతన్ కరెస్పాం డెంట్ జె.డి గిరి అధ్యక్షతన పాఠశాలలో స్వరాజ్యం నా జన్మ హక్కు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల విద్యాశాఖ అధికారి 1 కె. మనోహర్ రెడ్డి, 2. కె. రామచంద్రయ్య ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ స్వరాజ్యం నా జన్మహక్కు అని చాటిచెప్పి బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా భారతీయ ప్రజలను ఉత్తేజపరిచిన జాతీయ ఉద్యమ పితామహుడు, మహానేత లోకమాన్య బాల గంగాధర్ తిలక్ జయంతి మరియు భారతదేశ స్వాతంత్ర్యం కోసం విప్లవ మార్గంలో బ్రిటీష్ వారిని గడగడలాడించి తనకు తాను ఆత్మార్పణ చేసుకున్న విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ జయంతి పురస్కరించుకొని బాలగంగాధర్ తిలక్ మరియు చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటాలకు పూలమాలలతో ఘనమైన నివాళి అర్పించారు. బాలగంగాధర్ తిలక్ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రేరణ వ్యక్తిగా సమాజంలో జాతీయ భావాలను నింపిన మహానేత అని ఆయన కొనియాడారు. ఎం.ఈ.ఒ 2. కె. రామచంద్రయ్య మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ స్వాతంత్ర్య పోరాటంలో విప్లవ పోరాటంతో బ్రిటీషు వారిని ఎదిరించి యువతలో స్వాతంత్ర్య విప్లవ జ్యోతిని రగిలించి విప్లవ వీరుడు నేటి మన స్వేచ్ఛకు ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు వారి జీవితాల్లో త్యాగం చేసిన వారిని స్మరించుకొని నివాళి అర్పించి వారి ఆదర్శాలను మార్గాలను నడుచుకొని దేశభక్తితో సమాజంలో మంచి పౌరులుగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఎం.ఈ.ఒ 1. కె. మనోహర్ రెడ్డి, 2. రామ చంద్రయ్య, శ్రీ వాణి విద్యానికేతన్ కరెస్పాండెంట్ జె.డి గిరి, అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గ యూనిట్ అధ్యక్షులు అమీర్ బాష, విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్ఐవి పై అవగాహన సదస్సు




**బేతంచెర్ల మేజర్ న్యూస్ :** బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ ఎస్ రం గాపురం గ్రామంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆద్వర్యం లోహెచ్ఐవి/ఎయిడ్స్ మరియు సుఖ వ్యాధుల పట్ల మరియు రక్త పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్ర మానికి పిహెచ్సి మెడికల్ ఆఫీ సర్‌డా.అబ్దుల్ అలీమ్ మాట్లా డుతూ హెచ్.ఐ.వి వ్యాధి పట్ల యువతకు అవగాహన కలిగి ఉండడం వల్ల హెచ్.ఐ.వి కి గురికాకుండా చూసుకో వచ్చని, చికిత్స కన్నా నివారణ మంచిదని తెలిపారు. డి ఆర్ పి నాగరాజు మాట్లాడుతూహెచ్.ఐ.వి కేవలం అసురక్షిత లైంగిక సంబంధాలు,హెచ్.ఐ.వి ఉన్న గర్భిణీ నుండి పుట్టబోయే బిడ్డకు, హెచ్ఐవితో కలుషితమైన సూదులు సిరంజీలు, పరీక్షింపబడని రక్తము ద్వారా మాత్రమే సంక్రమించే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో హెచ్.ఐ.వి పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని అలాగే పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయ ని,హెచ్.ఐ.వి. ఉంది అని నిర్ధారణ అయితే జిల్లా వ్యాప్తంగా ఉన్న కేంద్రాల ద్వారా ఉచితంగా మందులు అందుబాటులో ఉన్నాయని, మందులు వాడుతూ వైద్యుల సలహాలు పాటించినట్లయితే జీవితం కొనసాగి ంచవచ్చునని తెలిపారు. రాజ్యలక్ష్మి సూ పర్వైజర్,చైల్డ్ ఫండ్ ఇండి యా మీరం రెడ్డి,లింక్ వర్కర్ శాంతి ప్రియ, ఏఎన్ఎం సుగుణ,లలిత, అంగన్వాడి టీచర్స్,ఆశాలు, వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటింటికి కొలాయితో మంచినీటి సరఫరా



**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న గిరిజనులకు కొలాయిల ద్వారా సురక్షితమైన మంచినీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డిఈ శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని సంఘమేశ్వరం, జానాలగూడెం, బలపాలతిప్ప, సిద్దేశ్వరం గూడాలలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జుబేర్‌తో కలిసి మంచినీటి కొలాయిల కోసం స్థల పరిశీలన చేశారు. గ్రామాల్లో ఉన్న సమస్యలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గూడాలలో గిరిజనులకు ఇంటింటికి కొలాయిలు ఏర్పాటు చేసి వాటి ద్వారా నీటిని అందించనున్నట్లు తెలిపారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికి కొలాయి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. సంఘమేశ్వరం వద్ద రూ.3 లక్షల నిధులతో మంజూరైన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించినట్లు తెలిపారు. ఆయన వెంట సర్పంచు బాల ఎల్లయ్య, కాంట్రాక్టర్ మద్దిలేటి, తదితరులు ఉన్నారు.

## నదీలో గుర్తు తెలియని మహిళ మృత దేహం లభ్యం


మహిళ మృత దేహం

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయంలోని తుంగభద్రనదీలో గుర్తు తెలియని మహి ళ శవం లభ్యమైన సంఘటన బుధవారం చోటు చేసుకొంది. మంత్రాలయం ఎస్.ఐ శివాంజులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తుంగభద్ర నదీ ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మహిళ మృతదేహం తుంగభద్రనదీలోని పుష్కారఘాట్ వద్ద తేలియాడుతుండగా, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు బయటకు తీసినట్లు విఆర్ఓకు సమాచారం అందజేశారు. మహిళ వయస్సు 55 సంవత్సరాలు ఉంటుందని, గ్రీన్ కలర్ చీ,అదే డిజైన్ గల జాకెట్ ధరించిందని విఆర్ఓ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

## నకిలీ ఏపికె ఫైల్స్‌తో జాగ్రత్తగా ఉండండి

### – జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్


మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** ఈచలానా పేరుతో వచ్చే సందేశా ల పట్ల జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశా రు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈచ లానా పేరుతో వచ్చే లింక్స్ తొందరపడి క్లిక్ చేయొద్దని సూచించారు. వివిధ సామాజిక మాధ్యమాల్లో 'ఆర్‌టిఓ ట్రాఫిక్ చలానా ఏపికె' అనే పేరుతో వైరల్ అవుతోందన్నారు. ఈ లింక్‌ను క్లిక్ చేసి డౌన్‌లోడ్ చేసుకునే వారి ఫోన్‌లో రహస్య సమాచారాన్ని సైబర్ నేరగాళ్లు చోరీ చేసే ప్రమాదం ఉందన్నారు. ఇదివరకు పిఎం కిసాన్ యోజన, ఎస్‌బిఐ క్రెడిట్ కార్డులు, రివార్డులు, కెవైసి అప్‌డేట్ పేర్లతో సైబర్ మోసాలకు పాల్పడే నేరగాళ్లు నూతన ఎత్తుగడకు పథకం వేసి ట్రాఫిక్ చలానా పేరుతో ప్రజల బ్యాంకు ఖాతాలలోని డబ్బులను లూటీ చేసేందుకు సిద్ధమయ్యారని గుర్తించుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు.

**ఈచలానా పేరుతో నేరం ఇలా :** ముందుగా ఏపికె ఫైల్‌ను పంపుతారు. నమ్మదగిన వాట్సప్ గ్రూపులలో షేర్ చేస్తారు. ఆ గ్రూపులో ఉన్న సభ్యులు దానిని నమ్మి ఆలోచించకుండ ఏపికె ఫైల్‌ను క్లిక్ చేసి ఇన్‌స్టాల్ చేస్తారు. వెంటనే మీ అనుమతి లేకుండా క్రెడిట్ కార్డు నుంచి ఆన్‌లైన్ కొనుగోళ్లు జరిగినట్లు వస్తాయని, మీ ఫోన్‌ను ఓ రిమోట్ మాదిరి సైబర్ నేరగాళ్లు నియంత్రించగలరని ఎస్‌పి పేర్కొన్నారు.

## అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం


పథకాలను వివరిస్తున్న నాయకులు

**దేవనకొండ మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి మన ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని క్లస్టర్ ఇన్చార్జ్ సుభాన్ నాయకులు మల్లికార్జున అన్నారు.సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం మండల ఫరిదిలోని కప్పట్రాళ్ల గ్రామంలో చేపట్టారు.బూత్ ఇన్చార్జ్ సురేంద్రతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.అంతే కాకుండా గ్రామంలో నెలకొన్న సమస్యలను యాప్ ద్వారా నమోదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పాలనలో అభివృద్ధితో పాటు సంక్షేమం కూడా ఉంటుందనే ఇందులో బాగంగానే ప్రజలకు ఏమైనా సమస్యలున్నచో నేరుగా ప్రభుత్వానికి చేరేలా ప్రణాళికలు చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద కౌలుట్ల,సందుపాలెం లాలప్ప,చింపిరన్న,లింగన్న,వలి,రవికుమార్,తిప్పన్న.లింగన్న,లక్ష్మన్న,ఎ( రమల తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# చదువుల లోగిలి ప్యాపిలి..!

అదొక చక్కని చదువుల లోగిలి..!
నంద్యాల జిల్లా కళాశాలల శిగలోని
అక్షర జాబిలి..!
ఉమ్మడి కర్నూలు జిల్లాకు అందించిన
విజ్ఞానపు బాహుబలి మన ప్యాపిలి..
కొండలు,బండరాళ్ళు ,రప్పల నడుమ
సరస్వతీపుత్రుల జ్ఞానత్మక అందెల
రవళి మన ప్యాపిలి..



ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్యాపిలి





ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం



ప్యాపిలి, మేజర్ న్యూస్ : చినుకురాలని నేలలో మొలక మొలవని సీమలో.. భోధన సేద్యంతో పాఠాలు పండించి..మార్కుల రాశులను కళాశాల రికార్డులకెత్తిన గురుబాదరాయునుడు..శ్రీయుత సుబ్రహ్మణ్యం మాస్టారు.. నిరంతర అక్షర తప్పస్సుతో నెలకొన్న పాఠాల నెచ్చెలి..మన ప్యాపిలి...! విద్యార్థుల జ్ఞాన దాహాన్నే కాక విద్యార్థుల నీటి దాహార్తిని కూడా తీర్చిన అపర విద్యా భగీరథుడు మన సుబ్రహ్మణ్యం . అవిశ్రాంత పోరాట ఫలితమే విజయ ప్రస్థానంలో సాగుతున్న.. ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల..! సాధారణ విద్యార్థినీ సైతం అసామాన్య రాష్ట్ర స్థాయి చదువరిగా మలచే జ్ఞానశాల మన ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల.

మనిషి పెరగడం కాదు..ఎదగాలి అంటారు పెద్దలు. పెరిగితే వృద్దాప్యం వస్తుంది..ఎదిగితే ఉన్నత వ్యక్తులు అవుతారు. పెరగడం సహజం, సర్వసాధారణం. కానీ ఎదగడం గర్వకారణం మరియు సమున్నత గౌరవం.

అలా తాను పెరుగుతూ విద్యార్థుల ఎదుగుదలకు కృషి చేసే సుబ్రహ్మణ్యం అధ్యాపక బృందానికి మార్గనిద్దేశం చేస్తూ ప్రధాన అధ్యాపకుడిగా అభినందనీయుడు.

నాలుగు వసంతాల కిందట ప్రైవేట్ కళాశాల ప్రభావానికి మసకబారిపోయిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్యాపిలికి ప్రధాన అధ్యాపకుడిగా బదిలీపై వచ్చి కళాశాల దుస్థితిని అనతికాలంలోనే అంచనా వేసి...అంచెలంచెలుగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తూ, ఇంతింతై వటుడింతై అన్న చందంలో విద్యార్థుల సంఖ్యను, అత్యుత్తమ ఫలితాలను రాబట్టడంలో విశేషమైన కృషి సలుపుతూ పరోక్షంగా ప్రైవేట్ కళాశాల మూడ పడ్డానికి దోహదం చేశారనడంలో ఇసుమంతైనా అతిశయోక్తి లేదు.

విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి, పెరుగుదలకు, ఆహారం రెండు రెట్లు కారణమైతే... తండ్రి నాలుగు రెట్లు, తల్లి ఆరు రెట్లు, గురువు ఏడు రెట్లు కారణాలవుతారు. అయితే అలాంటి ప్రధాన కారకులైన గురువులను నడిపించడంలో మీరు ఎన్ని రెట్లు కృషి చేశారో విద్యార్థుల ప్రతిభాపాటవాలని బట్టే తేలతెల్లమవుతుంది. మౌనధారికి కలహాలు ఉండవు, జాగ్రత్తపడే వాడికి భయముండదు. జపం చేసే వాడికి రోగముండదు. కష్టపడే వాడికి కరువుండదు.

అన్న సూక్తులు సుబ్రహ్మణ్యంకి అక్షరాలా వర్తిస్తాయి. కరువు మండలమైన హోళగుందకు 2018 ప్రిన్సిపాల్‌గా పదోన్నతిపై వెళ్ళగా కరవు కరాళ నృత్యం చేస్తూ ఆహ్వానం పలికింది. ఈ నేపద్యంలో కొంతమంది విద్యార్థులు తల్లి దండ్రులతోపాటు పనికోసం, తాత్కాలిక భృతి కోసం వలసబాట పట్టే విద్యార్థులను కళాశాల బాట పట్టించి, అలా వందలమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగునింపే ప్రయత్నం చేసి కృతకృత్యులయ్యారని చెప్పుటకు గర్విస్తున్నాం. మంచికి నిబద్దుడైన మనిషి వల్ల సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుంది, ప్రశాంతత నెలకొంటుంది. వ్యక్తి-శక్తిగా, సామాన్యుడు-మాన్యుడిగా, మనిషి-మహాత్ముడిగా, మానవుడు-మహానుభావుడిగా పరివర్తన చెందడానికి నిబద్ధతే మూల కారణం.. సూర్యోదయాన్ని ఆస్వాదించాలంటే చీకటిని భరించాల్సిందే. ఓర్పును వహిస్తేనే అనుకున్నది సాధిస్తాం.. ఓపికున్నంత వరకు పోరాడే మీ పటిమ భావితరాలకు స్పూర్తిని, ప్రేరణ నింపుతుందనడంలో ఎలాంటి సందేహంలేవు సుబ్రహ్మణ్యం సార్..

# టీడీపీ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



ఉర్దూ పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బీవీ

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** టీడీపీ పాలనలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని హెచ్ కైరవాడి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు గ్రామాలలో రూ.18 లక్షలతో నిర్మించిన ఉర్దూ పాఠశాల భవనం ను ఎమ్మెల్యే బీవీ ప్రారంభించారు. అలాగే పలు కాలనీలో రూ.35 లక్షలతో సీసీరోడ్డు డ్రైనేజి పనులకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరిగి టీడీపీ చేపట్టిన పలు సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సం దర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం తో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఎంవీఎస్ స్కీం కింద రూ.19.5 కోట్లుతో 14గ్రామాలకు తాగునీటి పథకంను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో కూడా జలజీవన్ మిషన్ తో తాగునీటి సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. టీడీపీ ప్రభ సీత్వంలోనే స్థానిక ప్రజాప్రతినిధులకు గ్రామాభివృద్ధికి నిధులు విడుదల అయ్యాయని తెలిపారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ ద్వార మహిళలకు ఉచిత బస్సును కూడా ఏర్పాటు చేయ ల నున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఎర్పడిన ఏడాది కాలంలో అభివృద్ధి పనులు ఏమి జరిగాయి. ఇంకా ఎమి జరుగుతాయో ప్రజలకు వివరించారు. ఏడాది కాలంలో గోనెగండ్లలోని మ 0డలంలోని పలు గ్రామాలలో రూ.4.65కోట్లతో సీసీ రోడ్డు, డ్రైనేజి ఏర్పాట చేశారని తెలిపారు. ఆర్డీఎస్ కెనాల్ ద్వార మన ప్రాంతంలో 40వేల ఎకరాలకు నీరుఅందిస్తుందని క్యాబినెట్లో సీఎం ఆర్డీఎస్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నారు. రాయలసీమ ప్రాంతంలోని అన్ని ప్రాజెక్టలను పూర్తి చేసేందుకు టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ తిరుపతయ్యనాయుడు, ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య, సహకార సంఘాల అధ్యక్షులు తిమ్మారెడ్డి, రామాంజినేయులు టీడీపీ నాయ కుడు రాజేష్ పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# పథకాల అమలు పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారు

- పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే గిత్త జయసూర్య



రచ్చబండ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య

జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ : పేద వర్గాల సంక్షేమం, రాష్ట్ర అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. బుధవారం జూపాడుబంగ్లా మండలం కాశానగర్ కాలనీలో సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొన్నారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఏడాది కూటమి పాలనలో అందించిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని తీసుకెళ్లాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమన్నారు. పథకాలు అమలు పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రం మెరుగైన పాలన వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నారని అన్నారు. తదనంతరం రైతులు, గ్రామ ప్రజలతో ముఖాముఖి రచ్చబండ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జూపాడుబంగ్లా మండలానికి ఒక డ్రోను రూ.9.8 లక్షలలాగా (రూ.7.5 లక్షల సబ్సీడి) రైతులకు అందించామని అన్నారు. రూ.2.50 కోట్లతో మండలంలోని వివిధ గ్రామాల్లో 36 సిసి రోడ్డు వేయడం జరిగిందన్నారు. మండలంలో పాడి రైతులకు 50 మినీ గోకులాలు నిర్మించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో రాష్ట్రంలోని గ్రామాల్లో ప్రజల రహదారుల సౌకర్యం కొరకు సిసి రోడ్లు నిర్మించారని అన్నారు. అలాగే రైతులకు గోకులాల షెడ్లు మంజూరు చేశామని అన్నారు. వ్యవసాయ రంగంలో ఆధునిక పరిజ్ఞానం అందించి రైతులకు డ్రోన్‌లు అందజేసి అండగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గోపీకృష్ణ, తహశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, సర్పంచు బాలయ్య, నందికొట్కూరు వ్యవసాయ కమిటి చైర్మెన్ వీరం ప్రసాద్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి,రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, టీడీపీ నాయకులు గిరీష్ రెడ్డి, మోహన్ రెడ్డి, కాతా రమేష్ రెడ్డి, డిసిసి చైర్మెన్ పరమేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచు సుధాకర్, టీడీపీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, ప్రసన్నలక్ష్మి, రవి యాదవ్, రవికాంత్, జంగాల పెద్దన్న, రమణా రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, షాలుబాషా, లక్ష్మన్న గౌడు, దేవసహాయం, షాలుబాషా, లక్ష్మి ప్రసన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రసాద్, సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# గర్భవతులకు సమయానుసారం వైద్యసేవలు అందించాలి

**- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.శాంతికళ**



సమావేశంలో మాట్లాడుతున్న డా.పి శాంతికళ

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** గర్భవతులకు సమయానుసారం వైద్యసేవలు అందిస్తే తల్లుల మరణాలు తగ్గించవచ్చని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి శాంతికళ అన్నారు. బుధవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో మాతృమరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ముజఫర్ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం పందు గత నెల జూన్‌లో సంభవించిన మాతృమరణంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డా.పి శాంతికళ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలోని సిబ్బంది ఆశా, ఆరోగ్య కార్యకర్త మరియు వైద్యాధికారులు గర్భవతులను తొందరగా గుర్తించి వారికి సరైన సమయంలో సమయానుసారం వైద్యసేవలు అందిస్తే తల్లుల మరణాల శాతం తగ్గించవచ్చని కమిటీ నిర్ధారించిందన్నారు. ఒకవేళ గర్భవతులను హైరిస్క్‌గా గుర్తించిన ట్లయితే ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పర్యవేక్షకులతో ట్రాక్ చేసి సమీప సామాజిక ఆరోగ్య కేంద్రం, ఏరియా ఆసుపత్రులు, ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చికిత్స అందిస్తే మాతా, శిశు మరణాలను తగ్గించవచ్చన్నారు. అంతేకాకుండ హైరిస్క్ గర్భవతిని కాన్పు తేదీకి మూడురోజులు ముందుగానే ట్యాగ్ చేయబడిన ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యేటట్లు చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ నోడల్ ఆఫీసర్ నాగప్రసాద్ బాబు, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ జఫుల్లా, డిపిఎంఓ డాక్టర్ ఉమా, హెచ్‌ఓడి డా. సావిత్రి, డా. షబానాబేగం, డా. రామశివనాయక్, డా. దివ్యశ్రీ, డా. రంగస్వామి, డిపిహెచ్‌ఎన్‌ఓ అన్నపూర్ణ, యుపిహెచ్‌సి వైద్యాధికారులు డా. సుప్రియ, డా. జ్యోతి, పిహెచ్‌ఎన్ మీనాక్షి, ఎంపిహెచ్‌ఈఓ శ్రీనివాసమూర్తి, సూపర్‌వైజర్లు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో పెయింటర్ రమణ మృతి

- తల్లితో పాటు ఆమె బంధువులపై ఫిర్యాదు చేసిన కూతురు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



భార్య, భర్తలు రమణ, రమణమ్మ



కుమార్తె చందన



భార్య రమణమ్మ

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాలకు చెందిన పెయింటర్ రమణ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. తన తల్లి రమణమ్మ, మామలు పల్నాడు జిల్లా పిడుగురాళ్ళలో తన తండ్రి రమణను హత్య చేసి మృతదేహాన్ని తమ ఇంటి వద్ద పడేశారని కుమార్తె చందన పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టు మార్టం నిర్వహించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా దర్యాప్తు చేపట్టతామని సీఐ కంబ గిరి రాముడు తెలిపారు. వివరా ల్లోకి వెళ్తే.. నంద్యాల జిల్లా కేంద్రంలోని నూ నెపల్లెకు చెందిన రమణ పెయింటర్‌గా జీవనం సాగిసు న్నాడు. పిడుగురాళ్ళకు చెందిన రమణమ్మను వివాహం చేసుకు న్నాడు. వారికి జ్యోతి, చందన అనే ఇద్దరు కుమార్తెలు, సాయి అనే కుమారుడు ఉన్నా రు. గత కొద్ది కాలంగా భార్య, భర్తల మధ్య విబేధాలు, మనస్పర్థలు తలెత్తాయి. 20 సంవత్సరాల క్రితం వివాహం అయినా వీరి మధ్య ఒక వివాహేతర సంబంధం రమణకు ఉందని భార్య తరుచూ ఘర్షణ పడుతూ వచ్చింది. ఈ క్రమంలో నెల క్రితం రమణమ్మ రమణతో ఘర్షణ పడి పుట్టింటికి వెళ్ళింది. ఎన్ని సార్లు నచ్చజెప్పినా నంద్యాలకు రాలేదు. రెండు రోజుల క్రితం భార్య రమణమ్మను నంద్యాలకు తీసుకొని వచ్చేందుకు రమణ భార్య పుట్టింటికి వెళ్ళా డు. అక్కడ ఏమి జరిగిందో తెలియదు కానీ మంగళవారం తెల్లవారు జామున రమణ మృతదేహాన్ని ఒక కారులో భార్య రమణమ్మ, ఆమె తమ్ముడు రామయ్యలు నంద్యాలలోని రమణ ఇంటికి తీసుకొని వచ్చి మంచంపై పెట్టి వెళ్లిపోయారు. తండ్రి నిర్జీవంగా పడి ఉన్నాడ ని గమణించిన చిన్న కుమార్తె అనుమానంతో తల్లిని నిల దీసింది. రమణమ్మ పొంతనలేని సమాధానం చెప్పడంతో పాటు తండ్రి మృత దేహంపై గాయాలతో పాటు కారం చల్లిన ఆన వాళ్ళను గమణించింది. తండ్రి అనుమానా స్పద స్థితి మృతిపై అక్క జ్యోతికి, పోలీసులకు చందన సమాచారం అందించింది. పోలీసులు సంఘ టనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని నం ద్యాల ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు చందన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# స్పిల్‌వే నుంచి గాలేరుకు నీటి విడుదల



రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** తెలుగుగంగ ప్రాజెక్టులో భాగమైన ఎన్టీఆర్ జలాశయం స్పిల్‌వే 3 గేట్ల నుంచి బుధవారం తెలుగుగంగ అధికారులు గాలేరుకు 3500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటి మట్టం 16.95 టిఎంసిలు కాగా బుధవారం నాటికి 865.81 అడుగుల వద్ద 15.573 టిఎంసిల నీటి మట్టం కలిగి ఉంది. బాణకచెర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి లింక్ చానల్ ద్వారా 7500 క్యూసెక్కుల నీరు రిజర్వాయర్‌లోకి వచ్చి చేరుతుంది. రిజర్వాయర్ నుంచి హెడ్ రెగ్యులేటర్ గేట్ల ద్వారా మద్రాస్ కెనాల్‌కు 2500 క్యూసెక్కులు, వన్ ఆర్ తూము ద్వారా 60 క్యూసెక్కులు, వన్ ఎల్ తూము ద్వారా 30 క్యూసెక్కుల నీటిని పంట కాలువలకు విడుదల చేస్తున్నట్లు ఏఈ శివ నాయక్ తెలిపారు. రిజర్వాయర్ నుంచి ఆత్మకూరు, వెలుగోడు, నంద్యాల పట్టణాలకు త్రాగునీటి కోసం 20 క్యూసెక్కులను విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

# క్రీడాకారులను అభినందించిన కలెక్టర్



క్రీడాకారులను అభినందిస్తున్న కలెక్టర్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర స్థాయి ఈత పోటీల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఈత క్రీడాకారులను జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా బుధవారం తన చాంబర్‌లో ప్రత్యేకంగా అభినం దించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ ను కనబరిచి పతకాలతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిఎస్‌డిఓ భూపతిరావు, ఈత శిక్షకుడు నటరాజారావు, స్విమ్మింగ్ సంఘం కార్యదర్శి రామకృష్ణ యాదవ్, నిర్వాహక కార్యదర్శి అజయ్, కోశాధికారి దస్తగిరి, సంయుక్త కార్యదర్శులు శివరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ముఖ్య నాయకులకు స్వాగతం పలికిన డోన్ బీజేపీ నాయకులు



ఛత్రపతి శివాజీ చిత్రాన్ని బీజేపి ముఖ్య నేతలకు అందిస్తున్న డోన్ బీజేపి నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్:** భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అతిరథ మహారథులు బీజేపి ఫైర్ బ్రాండ్ సోముగుంట విష్ణువర్ధన్‌రెడ్డి, ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి, బీజేపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి దయాకర్‌రెడ్డి, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, అంకాలరెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థి పనతల సురేష్‌లు డోన్‌కు విచ్చేసిన శుభసందర్భంగా వారికి డోన్ బీజేపి నాయక లు, బీజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తకాపు హేమసుందర్‌రెడ్డి ఘనంగా స్వాగతం పలికి అనంతరం వారికి హిందూ సామ్రాట్ శ్రీశ్రీశ్రీ ఛత్రపతి శివాజీమహారాజ్ విగ్రహం బహుకరించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీజేపి నాయకలు, రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ డోన్ నియోజ కవర్గం బీజేపి నాయకులను జాతీయ, రాష్ట్ర స్థాయిలో పార్టీకి సేవలు అందించాలని ఆకాం క్షించారు. బీజేపి నాయకులు ఆర్మీ రామయ్య, రాజపుత్ కమలేష్, ముదిరాజ్ లక్ష్మినారాయ ణ, జిల్లా ఐటి సెల్ కన్వీనర్ ఆరబోలు వీరేష్, హెచ్‌కె.హరినాయుడు, శిల్పజ్యోతి, బాలరా జు, ఉమ్మాజీరావు, రాజేశ్వరి, బీజేపి నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పత్తి సాగులో మెలకువలు పాటించి సాగు చేసుకోవాలి




రైతులకు సలహాలు ఇస్తున్న అధికారులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** పత్తి సాగులో రైతులు మెలకువలు పాటించి సాగు చే యాలని జిల్లా వనరుల కేంద్రం వేదమని, మండల వ్యవసాయాధికారి మధుమ తిలు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని గుడుంబాయి తండా నందు రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాటా డుతూ మొక్కలు ఎక్కువ మొత్తంలో పెరగకుండా తక్కువ ఎత్తులో పెరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని నివారణకు అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంటి మొలాజిస్ట్ డాక్టర్ శివరామకృష్ణ, నంద్యాల ఏఈఓ భాస్కర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వద్దు బ్రో..

**- నారాయణ స్కూల్‌లో అవగాహన కల్పించిన ఈగల్ సిబ్బంది**

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఎల్కూరు బంగ్లా వద్దనున్న నారాయణ రెసిడెన్సీ స్కూల్ ఏజిఎం రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈగల్ ఐజిపి ఆకె రవికృష్ణ ఆదేశాల మేరకు బుధవారం విద్యార్థులకు డ్రగ్స్ వద్దు బ్రో అవగాహన సదస్సు ఈగల్ ఎస్ఐ సుజన్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలం టే విద్యార్థుల పాత్ర ఎంతో గణనీయంగా ఉంటుందన్నారు. యువతీ, యువకులు, విద్యార్థులు డ్రగ్స్ అనే మాదక ద్రవ్యాన్ని తీసుకుంటూ తమ జీవితాలను సర్వనాశనం చేసుకుంటున్నారన్నారు. డ్రగ్స్ శరీరానికి హానికరం మాత్ర మే కాదు కుటుంబానికి, సమాజానికి నష్టం కలిగిస్తుంద న్నారు. ఇవి ఒక్కసారి వాడడం మొదలు పెడితే మానుకోవ డం కష్టమన్నారు. డ్రగ్ వాడకంతో వచ్చే సమస్యలలో ముఖ్యమైనవి గుండె సంబంధిత మానసిక వ్యాధులపై ప్రభావితం చేస్తాయన్నారు. దీని వలన కుటుంబ సమస్యలు, నేరాల బాటలోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. దేశ అభివృద్ధిలో మన పాత్ర ఉండాలంటే మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండ మనసుకు నచ్చిన లక్ష్యాన్ని ముందుం చుకుని కష్టపడాలని తెలిపారు. 1972ఈగల్ టోల్‌ఫ్రీ నెంబర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఈగల్ సిబ్బంది మాసుంవలి, ఎలీషా, రమేష్, నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ శాంత, సత్యనారాయణరెడ్డి, ఏఓ దస్తగిరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పోస్టర్లు చూపి అవగాహన కల్పిస్తున్న స్కూల్, ఈగల్ సిబ్బంది

# ఆడబిడ్డ నిధి ఇవ్వకుండా మహిళలను మోసంచేస్తున్న టీడీపీ

**- రాష్ట్ర వైసీపీ మహిళా విభాగం**



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీల్లో భాగంగా ఆడబిడ్డ నిధి పథకం ఇంతవరకు అమలు చేయలేదని, రాష్ట్రంలోని మహిళలను మోసం చేసిన చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, రాష్ట్ర వైసీపీ మహిళా విభాగం జనరల్ సెక్రటరీ డాక్టర్ శశికళారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం వైయస్సార్‌సీపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 18 సంవత్సరాలు పైబడి 50సంవత్సరాల లోపు ఉన్న మహిళలకు ఆడబిడ్డ నిధిని ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు సూపర్‌సిక్స్ పథకాలను అమలు చేస్తామని చెప్పి గద్దెనెక్కి ఆ తరువాత ఇచ్చిన వాగ్దానాలను అమలుకు నోచుకోలేదన్నారు. మహిళలకు ఒక్కొక్కరికి నెలకు రూ.1500లు చొప్పున ఏటా రూ.18వేలు ఇవ్వకుండా తొలి ఏడాది 32వేల 400కోట్లు ఎగ్గొట్టి అక్కా చెల్లెమ్మలకు వెన్నుపోటు పొడిచారన్నారు. ప్రభుత్వం, ప్రైవేట్ భాగస్వా మ్యంతో పి-4 ద్వారా 2029 నాటికి పేదరికం లేకుండా చేస్తానని అప్పటికి పేదలు మిగిలితే ఆడబిడ్డ నిధి కింద ఇచ్చే డబ్బులు పి-4 అనుసంధానం చేసి మహిళల ఆదాయం పెంచే మార్గం ఆలోచిస్తానని కర్నూలులో సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారని గుర్తుకు చేశారు. 2019లో వైసీపీ ప్రభుత్వం నాటి ముఖ్యమంత్రి జగన్‌ప్రజలకు ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేశారని నేడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలోతొక్కి మోసం చేశారని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏవైతే వాగ్దానాలు ఇచ్చారో వాట న్నింటిని మెడలు వంచి అమలు చేసేదాక తమ పోరాటం ఆగదని, ఇటువంటి బూటకపు , మోసపు కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కౌన్సిలర్లు వెంకటలక్ష్మి, శిరీష, కో ఆప్షన్ సభ్యురాలు శోభారాణి, మ ఆజీ కౌన్సిలర్లు కన్నమ్మ, ఉసేనమ్మ, మహిళలు పాల్గొన్నారు.

# వాయిదా పడ్డ వాహనాల వేలం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** వాహనాల వేలం నేడు గురువారం జరగాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల రేపు శుక్రవారం వాహనాల వేలం వేస్తున్నట్లు తాలుక సిఐ శ్రీధర్ బుధవారం తెలిపారు. గతంలో ఎక్సైజ్ కేసులలో పట్టుబడిన 65వాహనాలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు 25న శుక్రవారం తాలుక పోలీస్ స్టేషన్ నందు ఉదయం 10గంటలకు వేలం నిర్వహించబడునని తెలిపారు. వేలంలో పాల్గొనే అభ్యర్థులు ముందుగా కర్నూలు తాలుకా పోలీస్‌స్టేషన్ నందు ధరావత్ రూ.5వేలు చెల్లించి తమ పేరును నమోదు చేసుకుని వేలం పాటలో పాల్గొనాలని కోరారు. వేలంపాటలో వాహనాలు పొందిన అభ్యర్థులు మొత్తం డబ్బులు చెల్లించి తమ వాహనమును తీసుకుని వెళ్లాలని తెలిపారు.

# అక్రమ కేసులకు భయపడం

**- వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి**




సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌వి మోహన్ రెడ్డి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** వైసిపి నాయకులు అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని ఎస్‌వి కాంప్లెక్స్ నందు కర్నూలు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజల నుండి పూర్తిస్థాయిలో వ్యతిరేకత వచ్చిందన్నారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, కూటమి సర్కార్ వచ్చిన ఏడాదిలోనే ప్రజల, కార్మికుల వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలలో మరోసారి వైసిపి సత్తా చాటి విజయకేతనం ఎగురవేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వైకాపా కార్పొరేటర్లు సత్యనారాయణమ్మ, వైకాపా నగర నాయకులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం | 24 జూలై 2025

## లయన్స్ క్లబ్ జిల్లా నూతన ప్రాంతీయ చైర్మెన్‌గా పి.వి. సుధాకర్ రెడ్డి



ఎంపికైన పి.వి .సుధాకర్ రెడ్డి

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** లయన్స్ క్లబ్ అంతర్జాతీయ సేవా సంస్థ నంద్యాల,కర్నూలుజిల్లాలప్రాంతీయ చైర్మన్‌గా నంద్యాల లయన్స్ క్లబ్ కు చెందిన పివి సుధాకర్ రెడ్డిని ఎంపిక చేసి లయన్స్ గవర్నర్ ఇల్లూరి గోపాలకృష్ణ నియమించారు. సుధాకర్ రెడ్డి గత సంవత్సరం జోనల్ చైర్మన్‌గా,2023-24 సంవత్సరంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా చేసిన విశేష సేవలను గుర్తించి ప్రాంతీయ చైర్మన్‌గాఎంపిక చేసినట్టు లయన్స్ గవర్నర్ ఇల్లూరి గోపాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి ఆయా పట్టణాలలో సేవా కార్యక్రమాలు ప్రజలకు చేరడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. సుధాకర్ రెడ్డి ప్రాంతీయ చైర్మన్ గా ఎంపికైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లయన్స్ క్లబ్ ల సమాఖ్య మాజీ చైర్మన్ ఏవిఆర్ ప్రసాద్, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ సహదేవుడు, ఆడిటర్ వంకదారి గోపాల్ ,భవనాసి నాగ మహేష్, కసెట్టి చంద్రశేఖర్, రవి ప్రకాష్ ,శ్రీకాంత్, ఎంపీవీ రమణయ్య, బైసాని రమేష్, మనోహర్ రెడ్డి, బాల అకాడమీ రవీంద్ర, అధ్యక్షులు సోమేశుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్ లు అభినందనలు తెలిపారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి..!

**- 8నెలలు నుండి గ్రామం వైపు కన్నెత్తి చూడని కార్యదర్శి -చేసిన పనులకు బిల్లులు చేయని సెక్రెటరీ -గ్రామంలో లోపించిన పారిశుద్ధ్యం,పట్టించుకోని అధికారులు**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని ముచ్చిగేరి గ్రామ పంచాయతీకి కార్యదర్శి ఉన్నట్టా..!లేనట్టా..! అని గ్రామంలోని ప్రజలు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే ఎంపిడిఓ అధికారులు మాత్రం ముచ్చిగేరి గ్రామానికి పంచాయతీ కార్యదర్శిగా మెహబూబ్‌పీరాను నియమించి 8నెలలు కావస్తుందని ఒకవైపున అధికారులు అంటున్నారు.కానీఇంతవరకు అతని మొఖంఎన్నడూచూడలేదనిగ్రామస్తులు అంటున్నారు. అలాగే ఇతడు కర్నూలు పట్టణంలో నివాసం ఉంటున్నాట్లు సమాచారం. గ్రామంలో మురుగు కాలువలో చెత్త చెదారంతో నిండి పోయి దుర్వాసన వెదజల్లుతోంది అయిన ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అలాగే గ్రామంలో అప్పోసోప్పో చేసి పనులచేస్తే బిల్లులు పెట్టమని సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి అడిగితే కుంటిసాకులు చెప్పుతున్నాడని సర్పంచ్ అవేదన వ్యక్తం చేస్తున్నాడు. గ్రామానికి ఇలాంటి పంచాయతీ కార్యదర్శి మాకొద్దు అని సర్పంచ్ హనుమంతు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గ్రామంలో పూర్తిగా పారిశుధ్యం లోపించిన ఏ ఒక్క అధికారి పట్టించుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా పంచాయతీ అధికారి జోక్యం కల్పించుకొని ప్రస్తుతం ఉన్న సెక్రటరీ బదిలీ చేసి మా గ్రామానికి మరోకరిని నియమించాలని పలువురు గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు.

## తడి చెత్తను-పొడి చెత్తను వేరు చేయాలి.. జడ్పీసీఈవో



ఇంటింటికి తిరుగుతూ చెత్తను వేరు చేసే విధానం వివరిస్తున్న జడ్పీ సీఈవో

**మిడుతూరు మేజర్ న్యూస్ :** ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమం పక్కాగా చేపట్టాలని, చెత్త ద్వారా సంపదను సృష్టించవచ్చుని కర్నూలు జిల్లా కార్యనిర్వహణ అధికారి నాసరారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని అలగనూరులో బుధవారం ప్రత్యేకంగా చేపట్టిన ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమాన్ని ఆయనపరిశీలించారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియ, చెత్త నుంచి సంపాదనను సృష్టించే విధానాన్ని గ్రామ ప్రజలకు వివరించారు. ప్రతిరోజు ఇంటింటా నుంచి చెత్త సేకరణ కార్యక్రమం పక్కాగా జరగాలని సిబ్బందికి సూచించారు. అనంతరం సంపద సృష్టి తయారీ కేంద్రాన్ని సందర్శించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దశరథరామయ్య డిప్యూటీ ఎంపీడీవో ఏవో పంచాయితీ కార్య దర్శులు సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు. సూచించారు.

## పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు



తనిఖీలు చేస్తున్న ఎస్ఐ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** పట్టణంలోని పలు పాఠశాలల సమీపంలోని దుకాణాలలో విజిబుల్ పోలీస్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పోలీస్‌శాఖ అధికారులుతనిఖీలు నిర్వహించారు.పొగాకు ఉత్పత్తులు, సౌభాగ్య పొడి అమ్మకాలపై నిఘా ఉంచారు. టౌన్ ఎస్ఐ షేక్ నగీన ఆధ్వర్యంలో సిఓపిటిఏ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా ఎస్సై నగీనా మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులు, సౌభాగ్య పొడిని దుకాణదారులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దకడుబూరులో జోరు వాన..

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండలంలో బుధవారం 3.30 గంటల నుంచి రాత్రి 10 గంటలకు పైగా ఏకధాటిగా జోరుగా వానలు కురవ డంతో వర్షం నీరు రోడ్లపైకి చేరడంతో రోడ్లున్ని బురద మయంగా మారాయి.దీంతోప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. అలాగే కంభళదిన్నే ఎమ్మిగనూరు గ్రామాల మధ్యగల ఆర్ అండ్ బి రోడ్లపై ఏర్పడినపెద్ద పెద్ద గుంతల్లోకి వర్షపునీరు చేరి వాహనాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని వాహన చోదకులు తెలిపారు. అలాగే పెద్దకడుబూరు నుండి బైచిగేరి క్రాస్ రోడ్డు మద్య గల ఆర్ అండ్ బి. రోడ్లు మరింత అధ్వానంగా తయారైందని అయాగ్రామాల ప్రజలు తెలిపారు. అధేవిధంగా వర్షాలు కురవడంతో పంటపోలాలు కళకళాడడంతో రైతులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాల్సింది కొండంత..ఇచ్చింది గోరంత

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం విభజన చట్టం ప్రకారం నవ్యాంధ్రకు ఇవ్వాల్సింది కొండంత వుండగా ఇచ్చింది గోరంత మాత్రమేఅని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. బుధవారము ఆళ్ళగడ్డ పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హోదాకు కేంద్రం లోని మోడీ ప్రభుత్వం పంగనామాలు పెట్టిందన్నారు. రాయల సీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీకి తిలోదకాలిచ్చిందన్నారు. జాతీయ ప్రాజెక్టు పోలవరం పనులు నత్త నడకన సాగుతోందన్నారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం గ్రాంట్ రూపంలో నిధులు ఇవ్వడం లేదన్నారు. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం నిర్మాణం కాలేదు.దుగరాజపట్నం ఓడ రేవు ఊసే లేదన్నారు.విశాఖ, విజయవాడ మెట్రో రైళ్ల ప్రస్తావనే లేదు.కాకినాడ పెట్రో కాంప్లెక్స్ అడ్రస్ లేదన్నారు. 9,10 షెడ్యూల్లలోని సంస్థలు రాష్ట్రానికి విశాఖ, విజయవాడ, తిరుపతి విమానాశ్రయాలు అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాలుగా అభివృద్ధి చేయ లేదన్నారు. మోడీ ప్రభుత్వం మోసగారీతనం, ప్రాంతీయ పార్టీల చేతగాని తనం ఇందుకు కారణాలు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చి ఉంటే ఇవన్నీ ఎప్పుడో పూర్తి అయి ఉండేవని, సీమాంధ్ర స్వర్ణాంధ్ర అయి వుండేదన్నారు.టిడిపి మద్దతు పై ఆధారపడి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రస్తుతం మనుగడ సాగిస్తూ ఉంది. కనీసం ఇప్పుడైనా రాష్ట్ర ప్రభుత్వం మోడీ ప్రభుత్వం పై వత్తిడి తెచ్చి పైన పేర్కొన్న వాటిని సాధించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ బరగోడ్ల హుస్సేన్ బాష, ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు సుధీర్ పాల్, రాష్ట్ర మైనారిటీ సెక్రటరీ శంసుల్ హాక్, జిల్లా అధికార ప్రతినిధి సంజీవ కుమార్, ఆళ్లగడ్డ మండలం అధ్యక్షులు గోల్డ్ హాసన్, జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బాష, పోలా పఠన్ సలీం, జిల్లా కార్యదర్శిలు పసుపులేటి లక్ష్మి నరసింహ, శేఖర్, దొర్నిపాడు మండల అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, రంసుద్దీన్, గౌస్, షాదీక్, హరుణ్, ముల్లా మాభాషా, అబ్దుల్ మౌలాలి, తాహీర్, మీరావలి,కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## బిల్లుల చెల్లింపులో జాప్యం లేకుండా చూడాలి-ఏపీఓ రామన్న



ఉపాధిసిబ్బందితో మాట్లాడుతున్న ఏపిఓ రామన్న.

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** మండలంలో ఉద్యాన పంటల రైతులకు బిల్లులుసకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధిహామీ పథకం ఏపీఓ రామన్న తెలిపారు.బుధవారం మండలంలో ఉపాధి సిబ్బందితోప్రత్యేక సమావేశంనిర్వహించారు.ఈసందర్భంగా ఏపిఓ రామన్న మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో ఉద్యాన పంటల సాగుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద పీటా వేశాయని అందుకు ఉపాధి లక్ష్యలను సాధించేందుకు ప్రతి ఒక్కరు ఒక్కలక్ష్యంతో పని చేయాలని సూచించారు.ఉద్యాన రైతులకు మెంటానేన్స్ బిల్లులు సత్వరమే చెల్లించే విధంగా టిఏలు చర్యలు తీసుకోవాలని సూచించారు.18వసామాజిక తనిఖీ రికార్డ్స్ భద్రపరచాలని, తనిఖీలో ఆయాగ్రామాలఎఫ్ఏలువారికీ సంబంధించినఫైన్,రికవరీ మొత్తాన్ని వెంటనే చెల్లించాలని సూచించారు.విధుల పట్ల టిఏలు,ఎఫ్ఏలు మరియు ఉపాధిసిబ్బంది నిర్లక్ష్యం విడాలని ఏప్పటికప్పుడు వర్క్ అనుమతులనుండి డిమాండ్ తీసుకొని పనికల్పించి,మస్టర్ చెకింగ్, మెజార్మెంట్, పేమెంట్ సంబంధించి ప్రతి ఫైల్ అవగాహనతో భద్రపరుచుకోవాలనిసూచించారు.ఈకార్యక్రమంలోఈసి రంగస్వామి, టిఏలు, ఎఫ్ఏలు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఇంటి వద్దకు రేషన్ సరుకులు అందించాలి



డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ రత్నరాధిక

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో 65 సంవత్సరాలు నిండిన కార్డు దారులకు ఇంటి వద్దకే రేషన్ సరులు అందించాలని తహశీల్దార్ రత్నరాధిక డీలర్లను ఆదేశించారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో చౌక దుఖాణ డీలర్లకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రత్నరాధిక మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు రేషన్ డీలర్లు వృద్దులకు 26వ తేది నుంఇ 31వ తేది వరకు ఇంటివద్దనే రేషన్ సరుకులు అందించాలన్నారు. రేషన్ సరుకులు ఎలాంటి అంతరాయం కలుగకుండా పంపిణీ చేయాలని, పంపిణీ శాతాన్ని కూడా పెంచాల్సిన బాధ్యత డీలర్లపై ఉందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇకెవైసి చేయించుకోని వారు సుమారు 2084 మంది ఉన్నారని , ప్రతి కార్డు దారుడు సంబంధిత చౌక దుఖాణం డీలర్ వద్ద ఇకెవైసి తప్పని సరిగా చేయించుకోవాలని అన్నారు. ఈ విషయాలను పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో దండోర ద్వారా కార్డు దారులకు తెలియజేయాలని గ్రామ రెవెన్యూ అధికారులు, డీలర్లను ఆదేశించారు.

## వసూళ్ళ రాజా..!

**డిప్యూటి సేల్స్ ట్రాన్స్‌పోర్టు అధికారినంటూ వసూళ్ళు చేస్తున్న రిటైర్డ్ అధికారి**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** గతంలో ఆయన ఒక డిప్యూటి సేల్స్ ట్రాన్స్‌పోర్టు అధికారి. అయితే అప్పుడు విధులు నిర్వహిస్తున్న సమయంలో బాగా లంఛాలకు అలవాటుపడినట్టున్నాడో, అక్రమంగా బాగానే వసూళ్ళకు పాల్పడినామో ఏమో పదవీ విరమణ పొందిన కూడా తాను ఇంకా అధికారినంటూ లారీ డ్రైవర్ల వద్ద నుండి అక్రమంగా వసూళ్ళు చేయడం, ఇందులో తన సొంత కుమారుడిని భాగస్వామ్యం చేసుకోవడం జరిగింది. అలా వారి దందా కొన్నేళ్ళుగా యమదర్జాగానే నడుస్తూ ఇష్టానుసారంగా అక్రమంగా డబ్బులు వసూళ్ళు చేస్తూ పబ్బంగడుపుకుంటున్నాడు. తీరా వారికాలం కలిసి రాలేదన్నట్లు, ఇంతటితో మీ కథ కంచికి చేరిందన్నట్లుగానే డోన్ నియోజకవర్గం, ప్యాపిలి మండల కేంద్రానికి సమీపంలో ఉన్న 44వ నెంబర్ జాతీయ రహదారిపై రోజువారిలాగే సదరు రిటైర్డ్ అధికారి తన కుమారుడితో కలిసి లారీ డ్రైవర్ల వద్ద అక్రమంగా వసూళ్ళు చేయడం జరిగింది. అక్కడే వాహనాల తనిఖీ చేపట్టిన డోన్ మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ టి.క్రాంతికుమార్ వారి వద్దకు వచ్చి వాహనాన్ని తనిఖీ చేయడం జరిగింది. వాహనానికి చెందిన సరైన పత్రాలను వారిని అడగడంతో పొంతనలేని సమాధానం రావడంతో ఎంవిఐ క్రాంతికుమార్‌కు అనుమానం వచ్చి ప్యాపిలి పోలీసుస్టేషన్‌కు అప్పగించారు. దీంతో అస్సలు బాగోతం బయటపడింది. రిటైర్డ్ అయినా కూడా సదరు అధికారి ఇలా అక్రమ వసూళ్ళకు పాల్పడటం దారుణమంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ ఘటనలో రిటైర్డ్ అధికారి సుబ్బరాయుడితోపాటు కుమారుడు సురేష్, డ్రైవర్ అక్షయ్‌లను అదుపులోకి తీసుకొని వారు వినియోగించిన క్రెటా కారును ప్యాపిలి పోలీసులు సీజ్ చేశారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉచితంగా పండ్ల మొక్కలు పంపిణీ

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులకు సే ట్రీస్ సంస్థ ద్వారా రైతులకు ఉచితంగా పండ్ల మొక్కలు అందిస్తామని రాజేష్ తెలిపారు. రైతులకు రెండు ఎకరాల పొలం నుండి 10 ఎకరాల పొలం వరకు బోరు లేదా బావితో నీటి వసతి ఉన్న రైతులకు ఉచితంగా పండ్ల మొక్కలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ మా దగ్గర మామిడి, బేనిస, మల్లిక, రసాలు, కేసరి, సపోట, నేరేడు, నిమ్మ అదేవిధంగా పొలం గట్లపై నాటుకోవడానికి ఎర్రచందనం, మహాగణి, కొబ్బరి మొక్కలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒక ఎకరానికి మామిడి, సపోటా, నేరేడు 72మొక్కలు, ఎర్రచందనం 30మొక్క లు, మహాగణి 28 మొక్కలు, కొబ్బరి4 మొక్కలు చొప్పున రైతులకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. మొక్కలు కావాల్సిన రైతులు రాజేష్ సే ట్రీస్ సంస్థ 96181 50601 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

# విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యం


బి.సి రాజారెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** హాస్టల్‌లో విద్యార్థులకు త్రాగునీటికి అందించాలనే సదుద్దేశంతో బనగానపల్లె పట్టణం రవ్వలకొండలో ఉన్న మహాత్మా జ్యోతిబాల పూలే, గురుకులం, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో సొంత డబ్బులతో ఉచిత మినరల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి తెలిపారు. ఈ మేరకు గురుకుల పాఠశాల హాస్టల్ నందు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా బి.సి రాజారెడ్డి మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు కీ.శే. బి.సి గుర్రెడ్డి, బి.సి లక్ష్మమ్మల జ్ఞాపకార్థం ప్రభుత్వ హాస్టల్‌లలో ఉచిత మినరల్ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రస్తుతం గురుకుల పాఠశాల హాస్టల్‌లో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల నందు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. 15రోజుల్లోపు పూర్తి చేస్తామని తెలిపారు. విద్యాలయాల్లో ప్రార్థనా మందిరాలతో సమానమన్నారు. ఆయా విద్యాలయాల్లోని ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు చక్కని విద్యాబోధనలు అందిస్తుండటం సంతోషకరమన్నారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు పాటిస్తూ క్రమశిక్షణతో విద్యను అభ్యశించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్‌లలో మాత్రమే మినరల్ వాటర్‌ప్లాంట్‌లు ఏర్పాటు చేయడానికి శ్రీకారం చుట్టామని వాటర్‌ప్లాంట్ కావలసిన వారు తనను సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది బి.సి రాజారెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# చాగలమర్రిలో సామాజిక తనిఖీ

**పోలీసు బందోబస్తు మధ్య ఉపాధి హామీ పనుల సోషల్ ఫోరం**


సామాజిక తనిఖీ ఉద్దేశించి మాట్లాడుతున్న మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వీరభద్రుడు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమీపంలో బుధవారం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ జవాబుదారితనం మరియు పారదర్శకత సంస్థ, ఉపాధి హామీ జిల్లా పర్యవేక్షణ అధికారి సత్యనారాయణ అధ్యక్షతన ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీకి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు ఎంపీపీ వీరభద్రుడు, ఉపాధ్యక్షులు ముల్లా రఫీ పిట్టి ఆశీర్వాదములు హాజరయ్యారు. కాగా ఉపాధ్యక్షురాలు పిట్టి ఆశీర్వాదమును సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరంకు వేదికపై కి ఆహ్వానించకుండా సామాన్య వేతన దారులాలు లాగా నిలబెట్టడం కోసమెరుపు. అనంతరం సామాజిక తనిఖీ స్టేట్ రిసోర్స్ పర్సన్ కొర్ర భాస్కర్ ఆధ్వర్యంలో గ్రామాల వారీగా లెక్కల అంచనా వివరాలను ( బడ్జెట్) జిల్లా రిసోర్స్ పర్సన్‌లు చదివి వినిపించారు. సోషల్ ఆడిట్లో తేల్చిన అవినీతి రూ. 19 91985 తేల్చారు. ఇందులో సామాజిక బృందం 50,550 రూపాయలను రికవరీ చేయగా, రూ 18 వేల రూపాయలు పెనాల్టీని వేయడం జరిగింది. 41210 రూపాయలను సరిదిద్దగా, రిప్లాంటేషన్ పేరుతో 3,24,934 చేశారు. అవినీతి 1991985 గుర్తించడం జరిగిందని డిఆర్పిలు చదివి వినిపించారు. గ్రామాల వారీగా బ్రాహ్మణ పల్లె 1404 రికవరీ చేయగా రూ 5000 రూపాయల అని అవినీతిని గుర్తించారు. మద్దూరు 90055 రీ ప్లాంటేషన్, చేసి29654 అవినీతిని తేల్చారు. శెట్టి వీడు 62109, రాంపల్లి 58658, మల్లివేముల 5400 రికవరీ, రీ ప్లాంటేషన్ 32814, చిన్న వంగలి 62814 అవినీతి జరిగిందని తెలిపారు. గొట్లూరు 3045 రికవరీ చేయగా38306 అవినీతి జరిగినట్లు తెలిపారు. పెద్ద భోదనం2066, రికవరీ చేశారు. గొడిగనూరు 93329 అవినీతినికాగ చింతలచెరువు,757667, కదిరి పురం తండా 93300, కలుగొట్లపల్లి 20616, చిన్న బోధనం 41723, డివనిపెంట94313, నేలంపాడు ఏమీ లేదు. తోడేళ్లపల్లి199177, పెద్దవంగలి18416,ముత్యాలపాడు 218246, చాగలమర్రి37336, గ్రామపంచాయతీలో సామాజిక తనిఖీ బృందం అవినీతిని తేల్చగా పోలీసు బందోబస్తు మధ్య నివేదికలను చదివి వినిపించారు ఈ సామాజిక తనిఖీల్లో ఏపిడి సాంబశివరావు ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ విజిలెన్స్ అధికారులు ఏపీవోలు నిర్మల, ఖాసింవలి, సర్పంచులు గోవిందయ్య, ఎంపీటీసీ నరసింహులు ఇలా ఉండగా సామాజిక తనిఖీలు సమావేశానికి దళిత మండల ఉపాధ్యక్షురాలు పిలిచి వేదికలో నిలబెట్టడం కొసమెరుపు..

# రామ్‌కో సిమెంట్ పరిశ్రమ రైతులను ఆదుకోవాలి

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** కొలిమిగుండ్ల మండలం కల్వటాల గ్రామ సమీపంలో గల రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం మరియు భూమి కోల్పోయిన వారికి శాశ్వత ఉద్యోగం, దేవాలయ భూముల గురించి సిపిఐ నాయకులు మరియు రైతు సంఘం నాయకులు ఫ్యాక్టరీ వారిని ఎన్నిసార్లు హెచ్చరించినా కూడా సరైన సమాధానం చెప్పకుండా గత శనివారం అనగా 19.07.2025న గౌరవనీయులు రోడ్లు భవనాల శాఖా మంత్రి శ్రీ బి.సి జనార్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కానీ రైతులకు ఎలాంటి న్యాయం జరగలేదు. ఈ విషయంపై మరియొక్కసారి ఈ నెలాఖరున రాంకో సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి శ్రీరంగ నాయుడు మరియు రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు, కొలిమిగుండ్ల కార్యదర్శి పుల్లయ్య తెలిపారు.

## పేదల పక్షనా నిరంతర పోరాటం

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :**

నిరుపేదల పక్షనా సీపీఐ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని సీపీఐ సీనియర్ నాయకులు మద్దిలేటినాయుడు, అన్నారు. బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్ల లో సీపీఐ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఐ, రైతు సంఘం, నాయకులు మాట్లాడుతూ సీపీఐ పార్టీ పేదల పక్షాన నిలబడి వారి ఉన్నతికి నిరంతరం పాటు పడుత ందని తెలిపారు. 24వ జిల్లా మహాసభలను ఆగష్టు 9,10, 11 తేదిలలోన కర్నూలు నందు జరప తలపెట్టినట్లు వారు తెలిపారు. అందుకు సంబందించిన కరపత్రాలను వారు విడదల చేశారు. సీపీఐ పార్టీ 1925 న ఆవిర్భవించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాలుకా నాయకులు కటికేమాలిక్, మండల సహాయ కార్యదర్శి శ్రీరాములు, శివరామాం జి, బడేసా, మద్దిలేటి, లింగయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్కూల్ యాజమాన్యాలపై తల్లిదండ్రుల ఆగ్రహం


ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** సత్యసాయి బాబా 100వ జయంతి ఉత్సవాల సందర్భంగా శ్రీసత్యసాయి ప్రేమ ప్రవాహినీ రథోత్సవం బుధవారం పట్టణ పురవీధులలో సంచరించింది. ఈ సేవా కార్యక్రమాలను సత్యసాయి బాబా భజన మండలి భక్త బృందం వారు చూసుకోవా ల్సిందిపోయి, ఈ కార్యక్రమానికి ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులను ర్యాలీగా తిప్పడం ఎంతవరకు సమంజసమనీ విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేము మా పిల్లల్ని చదువుకోవడానికి పాఠశాలకు పంపిస్తే ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం మా పిల్లల్ని రోడ్ల వెంబడి ర్యాలీగా పంపుతారంటూ మండిపడ్డారు. మండల స్థాయి అధికారులు ప్రైవేట్ పాఠశాలలకు సంబందించిన స్కూల్ యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## దేవుడు చూపిన మార్గంలోనే నడవాలి

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** దైవం చూపిన మార్గంలోనే ఎల్లప్పుడూ నడవాలని సమాజ సేవకుడు మర్రిపల్లె అబ్దుల్ గఫార్ అన్నారు. ఆళ్లగడ్డ మండలంలోని గ్రామాలలో బుధవారం మరిపల్లె అబ్దుల్ గఫార్ శాంతి యుతంగా ఉండాలని ఆటో ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవం చూపిన మార్గంలోనే ఎల్లప్పుడూ జీవితం గడపాలన్నారు. వెళ్లే మార్గంలో అనేక ప్రమాదాలు జరుగుతుంటాయని అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలపై టీడీపీ తొలి అడుగు

**సుపరిపాలనపై ఇంటింటి ప్రచారం..హాజరైన నాయకులు**



**తుగ్గలి,మేజర్‌న్యూస్ :** తుగ్గలి మండలం పరిధిలోని గిరిగేట్ల గ్రామంలో టిడిపి సంవత్సరం సుపరిపాలనపై బుధవారం టిడిపి నాయకులు ఇంటింటి కరపత్రాలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీ చైర్మన్ బత్తినవెంకటరాముడు, మనోహ ర చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రస్తుతం కూటమిప్రభుత్వంపలు సంక్షేమపథకాలను ప్రవేశపెట్టిందన్నారు. తల్లికి వందనం ద్వారా ప్రతి ఒక్క పిల్లవానికి తల్లుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం ఒక్కరికు మాత్రమే అమ్మ ఒడి వేసేవారని ప్రస్తుతం ఇంట్లో ఉన్న పిల్లలందరికీ తల్లికి వందనంని వేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కమిటీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, బీసీ వెంకటస్వామి కొమ్ము వెంకటేశు, బాలన్న,మిద్దె వెంకటేష్, స్థానిక నాయకులు లింగయ్య, వెంకటరెడ్డి, మల్లికార్జున, బలరాం, ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్, రవి, మదీష్, రంగస్వామి, ఏకంబారి వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధే టీడీపీ లక్ష్యం..ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి


ప్రమాణా స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** రైతుల అభివృద్ధే టీడీపీ ప్రధాన లక్ష్యం అని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. బుధవారంహెచ్ కైరవాడి సహకార సంఘం అవరణంలో ప్రాథమిక వ్యవసాయ సహకర పరపతి సంఘం మండల పాలక వర్గ సభ్యుల ప్రమాణా స్వీకారకార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యేబీవీ.జయనాగేశ్వరరెడ్డి సహకార సంఘం అధ్యక్షుడిగా బీ తిమ్మారెడ్డి, డైరెక్టర్లుగా ఎం.ఆనంద్, బీ పెద్దవెంకటరాముడుతో ప్రమాణాస్వీకారం చేయించారు. బీవీ దగ్గర ఉండి వారిని తమ స్థానాలలో కూర్చోపెట్టారు. ఈ సందర్బంగా నూతనంగా అధ్యక్ష పదవీబాధ్యతలు చేపట్టాన తిమ్మారెడ్డి మాట్లాడుతూ రైతులకు సకాలంలో అందుబాటులో ఉండి. వారికి రుణాలు, ఎరువులు, అందిస్తామని ఎమ్మెల్యే తమ పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముకానివ్వమన్నారు. తమను ఈ పదవులకు ఎంపిక చేసిన ఎమ్మెల్యే బీవీకి, రైతులకు, టీడీపీ కార్యకర్తలకు రుణపడి ఉంటామనితెలిపారు. ఎమ్మిగనూరు మార్కెట్యార్డు చైర్మన్ మల్లయ్య, గోనెగండ్ల సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజినేయలు, టీడీపీ మండల కన్వీనర్ తిరుపతయ్యనాయుడు, రాజేష్, కైరవాడి జయరామ్ గౌడ్, శ్రీనివాసులు, టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## వివిధ రకాల పంటలపై రైతులకు శిక్షణ


రైతులకు వివిధ రకాల పంటల సాగుపై శిక్షణ ఇస్తున్న అధికారులు

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** మండల పరిధిలోని పుల్లగుమ్మి గ్రామంలో జిల్లా వనరుల కేంద్రం, కర్నూలు వారి ఆధ్వర్యంలో బుధవారం వివిధ రకాల పంటలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి కర్నూలు జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ యస్.వెంకటేశ్వర్లు, జిల్లా వనరుల కేంద్రం ఏఓ శశిధర్ రెడ్డిలు హజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్‌లో సాగుచేసిన మొక్కజొన్న, కంది, మిరప, పత్తి పంటలపై సమగ్ర పంటల యాజమాన్య పద్దతులపై రైతులకు అవగాహనతోపాటు శిక్షణ ఇచ్చామన్నారు. పత్తి పంటలో గులాభీ రంగు పురుగు యొక్క సమగ్ర సస్యరక్షణ చర్యల గురించి వివరించామని, మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించామన్నారు. రైతులకు వివిధ పంటల సమాచార కరదీపికను రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం రైతుసేవా కేంద్రానికి వచ్చిన యూరియాను అవసరమైన రైతులకు అధికారులు పంపిణీ చేశారు. మండల ఏఓ ఆర్. అక్బర్‌భాషా, రైతు సేవా కేంద్రం సిబ్బంది శ్రవణ్‌కుమార్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టుల దరఖాస్తు పొడిగింపు

**- జనాల గూడెం మినీ అంగన్వాడీ పోస్టు రద్దు - నందికొట్కూరు సిడిపిఓ మంగవల్లి**



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఐసీడీఎస్ ప్రాజెక్టు నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని ఖాళీగా ఉన్న మినీ అంగన్వాడీ కార్యకర్త -1మరియు అంగన్వాడీ ఆయాల-7 పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థిను లకు దరఖాస్తు ఈనెల 31వ తేదీ వరకు పొడిగించినట్లు నందికొట్కూరు సిడిపిఓ మంగవల్లి తెలిపారు. బుధవారం ఆమె స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో మాట్లాడుతూ నోటిఫికేషన్ ద్వారా ప్రకటించిన మినీ అంగన్వాడి కార్యకర్తలకు సంబంధించిన నోటిఫికేషన్ ను ప్రభుత్వ ఆదేశాల మేరకు కొత్తపల్లి మండలంలోని జనాల గూడెం కు సంబంధించిన పోస్టును రద్దు పరచడమైందన్నారు. ఆ పోస్టుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థిను లు మార్పు గమనించాలని తెలిపారు.అంతేకాక మిడుతూరు మండల పరిధిలోని పైపాలెం అంగన్వాడీఆయా పోస్ట్ కొరకు ఓసి( విజిబుల్ హ్యాండీక్యాప్డ్) మహిళల నుండి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. అర్హత కలిగిన అభ్యర్థిను లు తమ దరఖాస్తులను సంబంధిత ధ్రువ పత్రాలతో కలిసి నేరుగా నందికొట్కూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో ఈనెల 37వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు అందజేయాలని పేర్కొన్నారు.

# స్వర్ణ రథంపై విహరించిన శ్రీశైల మల్లన్న

- ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆది దంపతులకు ప్రత్యేక పూజలు
- స్వర్ణరథోత్సవం ముందు ఆకట్టుకున్న కళా బృందాల కోలాటం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీశైల శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లు స్వర్ణరథంపై విహారించారు.ఆరుద్రోత్సవంలో భాగంగా బంధవారం వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,అన్నాభిషేకం,విశేష పూజలను శాస్త్రోక్తంగా జరిపించారు.ఈ స్వర్ణ రథోత్సవంలో ముందుగా అర్చక స్వాములు లోక కల్యాణాని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు.తరువాత రథారూఢులైన శ్రీస్వామి, అమ్మవార్లకు విశేష పూజలు జరిపించి అనంతరం ఉదయం 7.30గంటలకు స్వర్ణ రథోత్సవాన్ని ప్రారంభించారు.గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది.సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం,డోలు వాయిద్యం మొదలైన జానపద కళారూపాలు భక్తులను ఆకట్టుకున్నాయి. రథోత్సవంలో నామసంకీర్తన (భజన),గిరిజన చెంచు నృత్యాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది.స్వర్ణ రథోత్సవంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు,అర్చక స్వాములు, వేదపండితులు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు,తదితర సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.


స్వర్ణరథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# వైఎస్ఆర్ నగర్‌లో బీభత్సం

**– ప్రసాద్‌రెడ్డితో పాటు కుటుంబ సభ్యులపై దాడి**

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నంద్యాల శివారుల్లోని వైఎస్ఆర్ నగర్‌లో కొందరు దుండగులు ఒకరి ఇంటిపై పడి బీభత్సం సృష్టించారు. ప్రసాద్‌రెడ్డి ఒంటిపై ఉన్న బంగారంతో పాటు తల్లిదండ్రుల ఒంటిపై ఉన్న బంగారంతో పాటు డాక్యూమెంట్లను తీసుకొని వెళ్లారు. ఇదే క్రమంలో ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేశారు. వివరాల్లోకి వెళ్తే.. టీడీపీ నాయకుడు ప్రసాద్‌రెడ్డి వైఎస్ఆర్ నగర్‌లో నివాసం ఉంటున్నాడు. బుధవారం సాయంత్రం ఒక వాహనంలో వచ్చిన కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి ప్రసాద్‌రెడ్డితో పాటు కుటుంబ సభ్యులపై దాడి చేశారు. బంగారాన్ని, డాక్యూమెంట్లను తీసుకొని వెళ్తు ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేశారు. అనంతరం తనను ఒక వాహణంలో తీసుకొని వెళ్లి ఒక చోట వదిలి పెట్టారని ప్రసాద్‌రెడ్డి తెలిపారు. అక్కడి నుంచి ఇంటికి వెళ్లినట్లు తెలిపారు. తల్లిదండ్రులతో కలిసి నంద్యాల ప్రభుత్వాసుపత్రికి చేరుకున్నాడు. ప్రస్తుతం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.


ప్రసాద్‌రెడ్డి ఇళ్లు


చికిత్స పొందుతున్న ప్రసాద్‌రెడ్డి


ధ్వంసమైన మంచం


పాత్రికేయులతో మాట్లాడుతున్న ప్రసాద్‌రెడ్డి

# వైన్ షాపులో చోరీకి పాల్పడ్డ ముసుగుదొంగలు

**– రూ.70వేలు విలువ చేసే మద్యం ఎత్తుకెళ్లిన దొంగలు**


మద్యం ఎత్తుకెళ్తున్న దృశ్యం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలో రిజిస్టర్ ఆఫీస్ దగ్గరున్న పిఆర్ వైన్ షాపులో దొంగలు ముసుగు ధరించి రూ.70వేలు విలువ చేసే మద్యం బాటిళ్లను ఎత్తుకెళ్లిన సంఘటన నగరంలో 4వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రిజిస్టర్ ఆఫీస్ పక్కన జాతీయ రహదారిలో ఉన్న పిఆర్ వైన్‌షాపులో మంగళవారం రాత్రి 2గంటల తర్వాత ముగ్గురు వ్యక్తులు ముసుగు ధరించి షాపులో ఉన్న విలువైన మద్యం బాటిళ్లతో పాటు రూ.70వేలు విలువ గల మద్యం బాటిళ్లను ఎత్తుకెళ్లారని షాపు యజమాని శివకుమార్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిసి ఫుటేజ్ ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## చీటింగ్ కేసులో ఇద్దరు ముద్దాయిలకు జైలు శిక్ష, జరిమాన

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెడితే ఆదాయం వస్తుందని చీటింగ్ చేసిన ముద్దాయిలు ఇద్దరికి కర్నూలు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ అనిల్ కుమార్ ఏడాది జైలు శిక్ష, రూ.10వేలు జరిమాన విధించినట్లు 2వ పట్టణ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు నగరంలోని సప్తగిరి నగర్‌కు చెందిన ఆరేపల్లి శైలజను 2012లో లక్ష్మీపురం గ్రామానికి చెందిన మందగిరి రవికుమార్, మాల ఉరుకుంద అనే ఇద్దరు వ్యక్తులు షేర్ మార్కెట్‌లో పెట్టుబడి పెడితే అధిక మొత్తంలో ఇంట్రెస్ట్(వడ్డీ) ఇస్తామని నమ్మించి రూ.10లక్షలు వారు ఇరువురి పేర్ల మీద ఉన్న ఏంజెల్ బ్రేకింగ్ కంపెనీ ట్రేడ్‌వెల్ సెక్యూరిటీస్‌లో డిపాజిట్ చేసుకున్నారు. సదరు అకౌంట్‌ను క్లోజ్ చేసి వారు సొంతంగా వాడుకుని మోసం చేశారని దీనిపైన ఆరేపల్లి శైలజ డబ్బులు అడుగగా ముద్దాయిలు ఇద్దరు చంపుతామని, అసభ్య పదజాలంతో తిట్టారని అప్పట్లో ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేసిన కర్నూలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టు మేజిస్ట్రేట్ ఎస్ అనిల్ కుమార్ విచారణ జరిపి తీర్పునిస్తూ ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.10వేలు జరిమానాను విధించినట్లు టుటౌన్ పోలీసులు తెలిపారు.

# ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చలేని ఘనత కూటమి ప్రభుత్వానిదే

**– మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ**




**వెల్దుర్తిరూరల్, మేజర్ న్యూస్:** ఆడబిడ్డ నిధి కింద మహిళలందరికీ ప్రతినెల రూ.1,500ల చొప్పున చెల్లిస్తామని అదేవిధంగా మోసపూరిత హామీలను ఇచ్చి ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చలేని ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పత్తికొండ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ ఆరోపిం చారు. కర్నూలు జిల్లా కేంద్రంలోని ఆమె స్వగృ హం నందు బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికే యుల సమావేశంలో కంగాటి శ్రీదేవమ్మ మాట్లా డుతూ ఒక సంవత్సరానికి రూ.18వేలు ఇస్తామ ని, ఇంటింటా బాండ్లు పంపిణీ చేసి తీరా గద్దెనెక్కి న చంద్రబాబునాయుడు కూటమి నేతలు మాట తప్పడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం మోసం కారణంగా ఒక ఆడబిడ్డ నిధి పథకం కింద రాష్ట్రంలో గడిచిన 13 నెలలో కాలంలో ఏకంగా రూ.35వేల కోట్లు ఆడబిడ్డలు కోల్పోయారని, దీంతో ఆడబిడ్డలను సిఎం చంద్రబాబు మోసం చేయడం దారుణమన్నారు. వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఆడబిడ్డలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం అంటే ఆంధ్ర రాష్ట్రాన్ని అమ్మాలంటూ వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని, గతంలో డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తామని మహిళలకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా మోసం చేశారన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందిస్తాం

**– ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమం అందిస్తామని, ఇచ్చిన హామీలన్నీ తప్పక నెరవేరుస్తామని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్దపూదిళ్ళ, చిన్నపూదిళ్ళ గ్రామాలతో పాటు ప్యాపిలి గ్రామ పంచాయితీలోని బీసి కాలనీలో బుధవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలు, మద్యాహ్నం భోజనం పథకం పనితీరును పరిశీలించారు. తల్లికి వందనం డబ్బులు పడ్డాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదికాలం పూర్తి చేసుకున్న సందర్భంలో చేపట్టిన పథకాలు, సంక్షేమం గురించి కరపత్రాల ద్వారా ప్రజలకు అందించి అభివృద్ధి గురించి ప్రజలకు ఎమ్మెల్యే కోట్ల వివరించారు. చిన్నపూదిళ్ళ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పుల్లాసి దస్తగిరి, తూర్పు విష్ణువర్ధన్‌రెడ్డి, పుల్లాసి శివకుమార్, రాజేష్, రమేష్‌గౌడ్‌లు, పెద్దపూదిళ్ళ గ్రామంలో జరిగిన కార్యక్రమానికి టిడిపి నాయకులు గడ్డం ప్రసాద్‌రెడ్డి, హోసూర్ రంగారెడ్డి, సంజీవరెడ్డి, తలారి శ్రీరాములు, వీరితో పాటు డిసిఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావుయాదవ్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, ఖాజాపీరా, మెట్టుపల్లి సుదర్శన్, లక్ష్మినారాయణయాదవ్, కొమ్మెమర్రి వెంకటరాముడు, అలేబాద్ పరమేష్, సింగిల్‌విండో మాజీ ఉపాధ్యక్షులు నడిగడ్డ నాగేంద్ర, గొల్ల రామ్మోహన్‌యాదవ్, నల్లమేకలపల్లి రాజశేఖర్, గుడిపాడు వెంకటరెడ్డి, చల్ల వీరా, బర్మా శ్రీధర్, రామ్మోహన్, కడితం ప్రతాప్‌రెడ్డి, ఎస్‌కె.వలి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పథకాల గురించి మహిళకు వివరిస్తున్న ఎమ్మెల్యే కోట్ల

# నీటి నాణ్యతను పరిశీలించిన నేషనల్ వాష్‌ఎక్స్‌పోర్ట్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలకు సరఫరాచేసే నీటి నాణ్యతను పరిశీలించేందుకు ఢిల్లీ నుంచి వచ్చిన నేషనల్ వాష్ ఎక్స్‌పోర్ట్ సిరంజీ సఖియా పర్యటించారు. బుధవారం మండలంలోని శ్రీపతిరావుపేట, బాపనంతాపురం, కొత్తరామాపురం గ్రామాల్లో ఎంపిడిఓ సయ్యద్ ఉమ్మర్ ఆధ్వర్యంలో గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో జల్జీవన్ మిషన్ ద్వారా జరిగిన పనులను, వ్యక్తిగత మరుగుదొడ్లను, ఓవర్‌హెడ్ ఓహెచ్ఎస్ఆర్, జిఎల్ఎస్ఆర్ ట్యాంకులను పరిశీలించి నీటిని పరీక్షచేసి నాణ్యతను పరిశీలించడమైంది. గ్రామాల్లో నీటి నాణ్యత లోపించకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. నీటి నాణ్యత లోపించి కలుషితమైతే సీజనల్ వ్యాధులు త్వరగా ప్రబలే ప్రమాదం ఉందని అన్నారు. ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తు ప్రతి ఒక్కరు మరుగు దొడ్లను వినియోగించేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాణి, ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ ఉమాకాంత్‌రెడ్డి,నందికొట్కూరు డిఇ శ్రీనివాస రెడ్డి, డిప్యూటి ఎంపిడిఓ బాలు నాయక్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఇ పక్కరయ్య, పంచాయతీ కార్యదర్శి శివలింగం, ఈఓ స్వప్న, ఆశా, అంగన్‌వాడీ వర్కరుల, శానిటేషన్ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


గ్రామాల్లో పర్యటిస్తున్న నే షనల్ వాష్ ఎక్స్‌పోర్ట్ సిరంజీ సఖియా

# మాజీ మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇద్దరు వ్యక్తులు అరెస్టు.. రిమాండ్

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి టీజీ వెంకటేష్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి డబ్బులు డిమాండ్ చేసిన పి నాగాంజనేయులు, కొండూరి మహేష్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టుటౌన్ సిఐ నాగరాజరావు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పంగలూరి సీతమ్మ ఆర్యవైశ్య ధర్మసత్రం తిరుపతి ట్రెజరర్‌గా పనిచేస్తున్న ఇల్లూరి లక్ష్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న టుటౌన్ పోలీసులు బుధవారం ఇరువురి వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. తిరుపతిలో ఉన్న సత్రం విషయంలో ఇల్లూరి లక్ష్మయ్య, మాజీ మంత్రి టీజీ వెంకటేష్‌లపై అనుచిత వ్యాఖ్యలు, డబ్బులు డిమాండ్ చేసినందుకుగాను కేసు నమోదు చేసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.


పి నాగాంజనేయులు, కె మహేష్‌లను రిమాండ్‌కు తరలించిన దృశ్యం

